

నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

ఆదివారం 9-2-2025 పేజీలు 12

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


# బీజేపీకి కొండంత బలాన్నిచ్చిన ఢిల్లీ ఫలితాలు

## విశాఖ బీజేపీ అధ్యక్షులు పరశురామ రాజు

## పార్టీ కార్యాలయంలో బీజేపీ శ్రేణులు సంబరాలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి కొండంత బలాన్నిచ్చాయని విశాఖ బీజేపీ అధ్యక్షులు పరశు రామరాజు పేర్కొన్నారు. శనివారం విడుదలైన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా నగరంలోని లాసన్స్ బే కాలని బీజేపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా పరశురామరాజు మాట్లాడుతూ దేశంలోనే అతి కీలకమైన ఢిల్లిలో బీజేపీ కూటమి అఖండ విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి శ్రేణులు స్వీట్లు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వికషిత్ భారత్ వైపు వడి వడిగా అడుగులు వేస్తోందని ఈ కీలక తరుణంలో ఢిల్లి విజయం తమకు గట్టి ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చిందన్నారు. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం సుస్థిరమైన అభివృద్ధి సాధిస్తూ, సమర్ధ వంతమైన పరిపాలన అందించడంతో దేశమంతా పార్టీ పట్ల అభిమానం వెల్లివిరుస్తోం దన్నారు. 27 సంవత్సర సుదీర్ఘ విరామం తరువాత 48 శాతం పైగా ఓట్లతో అపూర్వ విజయం సాధించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, బీజేపీ సీనియర్ నాయకులు నాగేంద్ర, సుహాసిని ఆనంద్, కూరాడ పావని, పలువురు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# హైకోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..

# భీమిలి బీచ్‌లో ఆక్రమణలు, కట్టడాలపై జీవీఎంసీ సర్వే





ఫైల్ ఫోటో



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నగరానికి చెందిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్ నేపథ్యంలో.. బీచ్ పరిసర ప్రాంతాల్లోని నిర్మాణాలపై సర్వే చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలతో భీమిలి బీచ్‌లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు. ఈ సర్వేలో సీఆర్‌జడ్, ఆర్డీవో, పీసీబీ అధికారులు కూడా పాల్గొన్నారు. భీమి లి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హై కోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారం లో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆరిడ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక శాఖ అధికా రులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొ నాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్‌జడ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (ఏపీసీజెడ్ఎంఏ), జీవీఎంసీ కమిష నర్, విశాఖ జిల్లా కలెక్టర్‌తో కమిటీని ఏర్పా టు చేసింది. నిబద్ధత గల అధికారుల బృం దంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్వేను భీమిలికి పరిమితం చేస్తున్నా మని, తర్వాత భీమిలి నుంచి విశాఖలోని ఆర్కే బీచ్ వరకు సర్వే చేయిస్తా మని తేల్చి చెప్పింది. నివేదిక ఇవ్వడంలో విఫలమైతే తదుపరి విచారణకు హాజరు కావాలని కమిటీ సభ్యులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగంలో కదిలక వచ్చింది.

# గజ వాహనంపై శ్రీనివాసుడు

### అంగరంగ వైభవంగా తిరువీధి సేవ - ఆలయ ప్రధాన అర్చకులు సాయి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**నరసన్నపేట, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణ మాచార్యులు ఆధ్వర్యంలో కలి యుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంక టేశ్వర స్వామికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయము నుండి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్ర సాదాలు స్వీకరించారు. ఉదయం వందమంది మహి ళలచే విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిం చారు. సాయంత్రం 6 గంటలకు మిగతా 2లో

# షిరిడి సాయిబాబాను దర్శించుకున్న అయ్యన్న దంపతులు

### ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:**

23వ లక్ష ప్రమిదల దీపారాధన మహెూత్సవం సందర్భంగా భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు నర్సీపట్నం శ్రీషిరిడిసాయి ఆలయాన్ని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సందర్శించారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన వీరిని ఆలయ మిగతా 2లో

# కల్యాణం కమనీయం

## రామతీర్థంలో వేడుకగా సీతారాముల కల్యాణం

## మూడు వాహనాల్లో తిరువీధిలో ఊరేగిన స్వామి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీసీతారాముల కల్యాణ మహెూత్సవం శనివారం వేడుకగా నిర్వహించారు. ప్రతి ఏటా భీష్మ ఏకాదశి పర్వదినాన ఇక్కడ సీతా రాముల కల్యాణం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తిరు కల్యాణంలో భాగంగా శ్రీరామస్వామి వారి ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో ఉదయం 8 గంటలకు శ్రీమద్రామాయణ పారాయణం, వేద పఠనం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, అగ్నిప్రతిష్టపన, బలిహరణం, ధ్వజా రోహణం కార్యక్రమాలు జరిపించారు. రాత్రి 7 గంటలకు సీతారామలక్ష్మణుల విగ్రహాలను మూడు వాహనాల్లో వేంచేపుచేసి, రామతీర్థం మాడవీధుల్లో ఊరేగించారు. స్థానిక దివాణం వద్ద రామ స్వామి వారి, సీతమ్మ వారి వాహనాలను ఎదురెదురుగా ఉంచి, ఎదురుసన్నాహ మహెూత్సవం జరిపించారు. ఆలయంలోని కల్యాణ మండపంలో సీతారాముల విగ్రహాలను ఆశీనులను చేసి, అర్చకులు కళ్యాణఘట్టం ప్రారంభించారు. రాత్రి 10 గంటలకు అత్యంత వైభవంగా కల్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలి

## నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ కుమార్ బేరీ



**పాడేరు, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

ఆకాంక్ష జిల్లాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ కుమార్ బేరీ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆకాంక్ష బ్లాక్ల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారు మూల గ్రామాలను మరింత వేగంగా అభివృద్ధి చెందాలన్నారు. వైద్య ఆరోగ్య సేవలు, పోషకాహారం, వ్యవసాయం నీటిపారుదల సదుపా యాలు, ఆర్థిక చేకూర్పు, నైపుణ్యాభివృద్ధి, మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలపై సమీక్షించారు. నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధుల వినియోగంపై అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రి ప్రసవాలకు ప్రజలు స్వయంగా వస్తు న్నారా? ఇంటి వద్ద ప్రసవాలకు ఆసక్తి చూపిస్తున్నారాని అధి కారులను ప్రశ్నించారు. అట వీ హక్కు పత్రాలు జారీ చేసిన భూముల్లో రైతులు ఎటువంటి పంటలు వేస్తు న్నారని ఆరా తీసారు. మారే డుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్దిదా రులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీ రును అడిగి తెలుసుకుని సం తృప్తి వ్యక్తంచేసారు. అంగ న్వాడీ, వైద్య సిబ్బంది మారు మూల గ్రామాలలో పర్యటించి ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన కల్పించడం వలన ఆసుపత్రి ప్రసవా లు పెరిగాయని అధికారులు వివ రించారు. ఫ్యామిలీ డాక్టర్ విధా నంలో వైద్య శిబిరాలు నిర్వ హించి వైద్య సేవలు అందిస్తు న్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ మాటా ్లడుతూ జిల్లాలో రహదారి సదు పాయాలు కల్పనకు కృషి చేస్తు న్నామని రానున్న ఐదేళ్లో పూర్తి స్థాయిలో రహదారులు నిర్మాణా లు పూర్తి చేస్తామన్నారు. 250 మంది జనాభా కలిగిన పివిటిజి గ్రామాలకు రహదారులు నిర్మిస్తా మన్నారు. అటవీ హక్కు పత్రాలు జారీ చేసిన భూముల్లో రైతులు ఎటువంటి పంటలు వేస్తున్నారని ఆరా తీసారు. మారేడుమిల్లి, గంగవరం, వై.రామ వరం ఆకాంక్ష మండలాల లబ్దిదారులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. అంగన్వాడీ, వైద్య సిబ్బంది మారు మూల గ్రామాలలో పర్యటించి ఆసుపత్రి ప్రస వాలపై అవగా హన కల్పించడం వలన ఆసుపత్రి ప్రసవా లు పెరిగాయని అధి కారులు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ విధా నంలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నా మని చెప్పారు. జిల్లాలో రహదారి సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని రానున్న ఐదేళ్లో పూర్తి స్థాయిలో రహ దారులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. 250 మంది జనాభా కలిగిన పివిటిజి గ్రామాలకు రహ దారులు నిర్మిస్తామన్నారు. స్వయం సహాయ సంఘాలకు ఆర్థిక చేకూర్పు, రుణాలు అందించడం జరుగు మిగతా 2లో



# ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

మండలంలోని కొత్తకోఫెర్ల సమీపంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్యే లోకం మాధవి, బార్ పేట రాష్ట్ర చైర్మన్ కుర్రోడు బంగారు రాజుతో కలిసి శనివారం ప్రారంభించారు. ప్లాస్టిక్ వ్యర్ధాలను వృధా కాకుండా వాటిని పూల కుండీలతో వినియోగించే విధంగా రోటరీ క్లబ్ సహకారంతో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ తయారీకి శ్రీకారం చుట్టారు. ఈ యూనిట్ ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించి ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగం, వాటి తయారీ విధానాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.




**తృతీయ వర్ధంతి**

కరిగే కాలంలో.. తరగని స్మృతి నీవు
కదిలే ఆలోచనలలో - చెరగని జ్ఞాపకం నీవు
ఆప్యాయతానురాగాలు పంచిన ఆదర్శ గృహిణిగా,
ఉపాధ్యాయినిగా మా కుటుంబ శ్రేయస్సు కోసం
అహర్నిశలు శ్రమించిన నీ ఆకస్మిక మరణం మాకు
తీరని లోటు. దివికేగి నేటికి 3 సం॥లు గడిచిననూ
నిన్ను మరువలేకున్నాం. నీ పవిత్ర ఆత్మకు శాంతి
కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ గొర్లె సుభద్రమ్మ గారు, MA, B.Ed
ఉపాధ్యాయిని, సీతంపేట
జననం: 05-11-1966 మరణం: 09-02-2022

భర్త: కె.సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు, సీతంపేట
పెద్ద కుమార్తె - అల్లుడు: భాగ్యశ్రీ - పవన్, చిన్న కుమార్తె: దివ్యశ్రీ
BDS / MBA ITDP, COORDINATOR SEETHAMPETA / B.Tech Revenue., Dept
మరుదులు - తోడికోడళ్ళు, వియ్యంకులు, వియ్యపురాండ్రు, అక్క, వదిన, మేనకోడళ్ళు మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలి

(మొదటి పేజీ తరువాయి)

తోందన్నారు. అదే విధంగా స్వయం సహాయ సంఘాలు రుణాలను తిరిగి సకాలంలో చెల్లిస్తున్నా యని చెప్పారు. 1537 సెల్ టరవర్లు మంజూరు చేయగా 965 పూర్తి చేసి మొబైల్ కనెక్టవిటీ సౌకర్యాన్ని కల్పించడం జరుగు తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు సమకూరు స్తున్నామన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. విడివికే ఉత్పత్తులు బ్రాండింగ్ పై వివరించారు. 2.46 లక్షల మంది గిరిజన రైతులు 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారని వివరించారు. మరో లక్ష ఎకరాలలో కాఫీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశించిందన్నారు. గిరిజన రైతులు ప్రధానంగా కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం, సీతా ఫలాలు, పైనాపిల్, రాజ్మా పంటలను సాగు చేస్తున్నారని స్పష్టం చేసారు. మార్గదర్శిని, బేస్ లైన్ ఎగ్జామ్స్, సూపర్ 50 కార్యక్రమాల గురించి వివరించారు. గిరిజన విద్యార్థులకు అందిస్తున్న ఆశ్రమ విద్యా వసతి సదుపాయలను తెలియజేసారు. నీతి ఆయోగ్ ఉపాధ్యాక్షులు ముందుగా స్థానిక గ్రంధాలయాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ నీతి ఆయోగ్ బృందానికి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ బృందం సభ్యులు పార్థసారధి రెడ్డి, ఎ.ఎ.ఎం.కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, రంప చోడవరం ఐటిడి ఏ పి. ఓ కట్టా సింహచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఎంహెచ్ఓ డా.జమాల్ బాషా, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని, నీతి అయోగ్ కోఆర్డినేటర్ నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబాను దర్శించుకున్న..



(మొదటి పేజీ తరువాయి)

కమిటీ వేద పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భీష్మ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. గత 23 సంవత్సరాలుగా స్వామివారి లక్ష ప్రమిదల దీపారాధన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులు, ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. సాయంత్రం 5:00 గంటలకు ఎన్.టి.ఆర్. మినీ స్టేడియంలో లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ కమిటీ అయ్యన్నపాత్రుడు దంపతులను సత్కరించి షీల్డ్ బహుకరణ చేశారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ చింతల పాత్రుడు మాట్లాడుతూ 23వ లక్ష ప్రమిదల దీపారాధన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేకుజామున కాకడ హారతి, అనంతరం ఉదయం 6:30 నిమిషాలకు నిత్యపూజ, నిత్య హెూమం, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:00 గంటలకు హారతితో పాటుగా అన్నసమారాధన కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ స్వామి ప్రసాదం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల చింతల పాత్రుడు (చింటూ), వైస్ ప్రెసిడెంట్ బొంతు రమేష్, సెక్రటరీ వేగిసాని రాజు, కోశాధికారి ఈశ్వర రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు**

భీష్మ ఏకాదశి మరియు శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 40వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవం సందర్భంగా, నర్సీపట్నం బలిఘట్టం ఫైర్ ఆఫీసు వద్ద ఉన్న అభయాంజనేయ స్వామిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి గారు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైసీపీ అనుబంధ సంఘ అధ్యక్షులను అభినందించిన

# మాజీ ఎమ్మెల్యే కన్నబాబు



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక మండలం నుంచి ఎలమంచిలి నియోజకవర్గ స్థాయిలో వివిధ అనుబంధ విభాగాల నూతన అధ్యక్షులుగా నియమితులైన వారందరినీ ఎలమంచిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు ( కన్నబాబు), డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) విశాఖపట్నం వారు స్వగృహం నందు మరియాదకపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చెయ్యాలనే దృఢ నిశ్చయంతో సైనికుల వలె పనిచేయాలని అన్నారు, బొడ్డేడ చల్లయ్య నాయుడు, పిట్ట చిన్నమంగారెడ్డి, మల్ల బాపు నాయుడు, పల్లెల సూర్యప్రకాశరావు,చేకూరి రామరాజు, సుందరపు నీలకంఠ స్వామి( తాతాజీ) చదరం అప్పలనాయుడు, మంద రాము, అనుబంధ అధ్యక్షులుగా నియమితులయ్యారు, వీరందరినీ కన్నబాబు అభినందించారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, బొద్ధపు శ్రీరామ్మూర్తి, పిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వాడ్రాపల్లి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మళ్ల సంజీవ్



**మునగపాక, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

మండలంలో వాడ్రాపల్లి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మళ్ల సంజీవరావుని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో నియమాకం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, కాండ్రేగుల నూక శివ అప్పారావు, వాడ్రపల్లి ఆవకాల సంఘం చైర్మన్ సూరిశెట్టి పరమేశ్వర రావు,జనసేన గ్రామ శాఖ కాండ్రేగుల రాము సూరిశెట్టి శివ కోయిలాడ నాగేశ్వరరావు కోయిలాడతేజ తురాయి మోహన్ ఆడారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గజ వాహనంపై శ్రీనివాసుడు

(మొదటి పేజీ తరువాయి)



నరసన్నపేట పురవీధులలో వెంకటేశ్వర స్వామి వారి గజ వాహనం తిరువీధి సేవ విశేష అలంకరణతో నిర్వహించారు. భక్తులు స్వామి వారిని కనులు విందుగా దర్శించుకుని పూజించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి కృష్ణమాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు స్వామి వారి దీవెనలు అందించారు.

# చెరువులో జారిపడి వ్యక్తి మృతి

**పలాస, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్.**



కాశీబుగ్గ రాధాకాంత చెరువులో శనివారం ప్రమాదవశాత్తు జారి పడి వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన చిగులపల్లి కోటేశ్వరరావు(45) మృతి చెందాడు. ఆంజనేయస్వామి మాలధారణ చేసిన ఆయన సమీపంలో ఉన్న చెరువుకి స్నానానికి దిగి గల్లంతాయ్యాడు. ఈ విషయాన్ని చూసిన స్థానికులు పోలీసులు, అగ్నిమాపకసిబ్బందికి సమాచారం ఇచ్చారు.గజ ఈతగాళ్ల సహాయంతో సాయంత్రం వరకూ చెరువులో జల్లెడ పట్టినా ఆచూకీ లభించలేదు.సాయంత్రం ఐదు గంటల సమయంలో తేలియాడు తున్న మృతదేహాన్ని గుర్తించి బయటకు తీసారు.కోటేశ్వర రావుకు భార్య నాగరత్నం, 8వ తరగతి చదువుతున్న కుమారుడు హేమంత్ ఉన్నారు.వీరి కుటుంబం కాశీబుగ్గలో ప్రస్తుతం నివాసం ఉంటుంది.కోటేశ్వరరావు మృతి చెందడంతో వారి కుటుంబం,గ్రామంలో విషాదఛాయలు నెలకొంది. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ నీతజ్ఞుడు హనుమంతు అప్పయ్య దొర

## రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



**పలాస, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్.**

రాజ నీతజ్ఞుడు దివంగత నేత, మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్య దొర అని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ నేపథ్యంలో స్థానిక వైసీపీ కార్యాలయంలో అప్పయ్య దొర 90వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు.ముందుగా అప్పయ్య దొర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అప్పల రాజు మాట్లాడుతూ రాజకీయాలలో విలువలతో కూడుకున్న నాయకుడుగా అప్పయ్యదొర నిలిచారని అన్నారు.ఎంపిగా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారని, ఆఫ్ షోర్ రిజర్వాయర్ ప్రోజెక్టు ప్రతిపాదనను తీసుకువచ్చింది అప్పయ్య దొర అని అన్నారు. ఆఫ్ షోర్ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తయినా ఆయన పేరును పెట్టాలన్నారు.పార్లమెంట్ లో ముస్లిమ్ బిల్లుపై అనర్గళంగా మాట్లాడి ఎంతో మంది మన్ననలు పొందిన అప్పయ్యదొర నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి,ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ,బడగల.బల్లయ్య,బమ్మిడి సంతోష్ కుమార్,అల్లు వెంకట రమణ, మన్మధరావు, ఖగేష్ దొర,ఎర్రయ్య, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

# పని భారంతో ఒత్తిడికి గురవుతున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు



**ఆనందపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్**

విశాఖపట్నం జిల్లా ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ప్రాథమికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పైన చర్చించుటకు జిల్లా హెడ్ క్వార్టర్ లో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో వివిధ సర్వేల పని భారం ఏ విధంగా పడుతున్నది ఈ సర్వే కారణంగా ఇంజనీరింగ్ పనులు జరుగుతున్న సమయంలో అక్కడ ఉండలేకపోతున్నామని ఈ విషయాలన్నిటినీ పై అధికారులకు వినతి పత్రాలు ద్వారా తెలియపరచాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారిపై వివిధ సర్వేలపని భారాన్ని తగ్గించాలని, మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టబోయే రేషనైజేషన్ ప్రక్రియలో ఇప్పటికీ ప్రమోషన్ లేని ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారికి వారి అర్హతకు తగ్గ జాబ్ రోల్ రీ డిజిగ్నేట్ చేసి వారికి ప్రమోషన్ కూడా కల్పించాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు ద్వారా తెలియజేయాలని నిర్ణయించుకున్నారు.

# యువకుడు పురుగుల మందు తాగి మృతి

**పాచిపెంట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**



మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను పట్టించుకోకపోవడంతో మద్యం సేవించ వద్దని భార్య మందలించడంతో ఆవేశంలో పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలో కర్రివలస గ్రామానికి చెందిన డి .శంకర్రావు కొద్ది నెలలుగా మద్యం సేవిస్తూ ఇంట్లో డబ్బులు తరచు ఖర్చు పెట్టడంతో భార్య మందలించిందని ఇంటి దగ్గర చెప్పకుండా పొలం కి వెళ్ళిపోయి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో ఇతరుల గమనించి కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వడంతో శంకరరావు ను (35 సంవత్సరములు) సాలూరు ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించారు. శంకర్రావు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు ఉమ్మడి జిల్లా విజయనగరం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శనివారం ఉదయం డి శంకర్రావు మృతి చెందినట్లు పోలీసులు విలేకరులకు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఏ. ఎస్. ఐ .బి . ముసలయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్.సి తెలిపారు.

# కళా రంగాన్ని రక్షించుకోవాలి

## ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీల్లో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం




**ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్**

కళా రంగాన్ని రక్షించుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస పట్టణంలో శ్రీ పాలపోలమ్మ తల్లి ఆలయం ఆవరణలో రంగస్థల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీల్లో రెండవ రోజు శనివారం పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘటనల ఆధారంగా నాటికలను ప్రదర్శిస్తూ మంచి ఉద్దేశాన్ని ప్రజలకు అందించడం ఎంతో గొప్ప విషయంగా భావించాలన్నారు. కళలతో సమాజంలో ఉన్న రుగ్మతలను తొలగించేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు. ఎంతోమంది మహానుభావులు కళా రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా కళారంగాన్ని గౌరవించాలన్నారు. ఆమదాలవలస పట్టణంలో తెలుగు రాష్ట్రాల పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇటువంటి పోటీలను నిర్వహించడం వలన కళా రంగానికి మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. పట్టణంలో ఈ పోటీలు నిర్వహిస్తున్న కార్య నిర్వాహక సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, జనసేన పార్టీ నాయకులు దానేటి శ్రీధర్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ సూరపు నాయుడు, రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్, పేడాడ ప్రతాప్ కుమార్, సనపల అన్నాజీ రావు పాల్గొన్నారు.

# అరటి గెల అబ్బుర పరుస్తుంది



**ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్**

ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో గల మార్కెట్లో శనివారం పచ్చ అరటి పళ్ళు గెల అందరినీ అబ్బురుపరిచింది. కొరపాం గ్రామానికి చెందిన సేపేన కృష్ణ తన పొలంలో అరటి తోట వేశారు. తోటలో కర్పూర జాతికి చెందిన పచ్చరటి పల్లు చెట్టు ఆరడుగుల పొడవు గల గెల వేసింది. కాయలు పక్వానికి రావడంతో రైతు గెలను కోసి మార్కెట్ కి తెచ్చారు. ఈ అరటి పళ్ళు గెలను కొనుగోలు చేసేందుకు వ్యాపారాలు ఎగబాకారు. సాధారణంగా గెలకు 15 డజనులు (180) పళ్ళు వస్తాయని ఈ అరటి పళ్ళు గెలలో 30 డజన్లు (360) పళ్ళు ఉన్నాయని వ్యాపారులు చెప్తున్నారు. సాధారణంగా పచ్చ అరటి పళ్ళు గెల ఐదు వందల లోపు ఉంటుందని ఇది పెద్ద గెల ఇవ్వడంతో తొమ్మిది వందలకు కొనుగోలు చేసినట్టు వ్యాపారాలు చెప్పారు. గెలను చూసే వారందరూ అబ్బో ఎంత పెద్ద గెల అంటూ ఆశ్చర్యపోయారు.

# భక్తి శ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం



**ఆమదాలవలస, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్**

భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో వేంచేసి ఉన్న లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో శనివారం భక్తి శ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం భక్తులు 11 సార్లు నిర్వహించారు. వేకువజాము నుండి శ్రీ స్వామివారికి చందనోత్సవం, తులసీదళార్చన అష్టోత్తర కార్యక్రమాలు చేపట్టారు. అర్చకులు నారాయణరావు, వికాస తరంగిణి సభ్యులు చక్రవర్తి స్వామి వారి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయ ణం 11 సార్లు నిర్వహించారు. అలాగే సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో వేంచేసినటువంటి శ్రీ రంగనాయకులు వారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తులసిదలార్చిన, చందన పూజ విష్ణు సహస్రనామ స్తోత్రాలు నిర్వహించారు.

## వేతన దారులు రెండు పూటలా పనిచేస్తేనే

# రూ. 300 వేతనం లభిస్తుంది

## ఎంపిడిఓ రవికుమార్

**బొబ్బిలి రూరల్, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:**

బొబ్బిలి మండలంలో మెట్టవలస గ్రామంలో ఉపాధి హామీ పనులు (ఎమ్.ఐ ట్యాంక్) పర్యవేక్షించడానికి ఎంపీడీవో పి రవికుమార్,ఏపీవో, లక్ష్మీపతి రాజు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన దారులను రోజు రెండు పూటలా పనిచేయాలని తెలియపరిచారు. ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం కూడా పని చేసుకోవాలని చెప్పారు. అప్పుడే 300 రూపాయలు గిట్టుబాటు ధర వస్తుందని తెలియపరిచారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేయాలని తెలియపరిచారు. అనంతరం ఉపాధి వేతన దారుల మస్తరు లను తనిఖీ చేసారు.



# విశాఖ స్టీల్ కార్మికులకు వెంటనే బకాయి జీతాలు చెల్లించాలి




**విశాఖ ఫిబ్రవరి 8( మేజర్ న్యూస్ )**

ప్యాకేజీ నిధులు ప్లాంట్ నిర్వహణకు ఖర్చు చేయాలి.విశాఖ స్టీల్ కార్మికులకు వెంటనే బకాయి జీతాలు చెల్లించాలిప్యాకేజీ నిధులు ప్లాంట్ నిర్వహణకు ఖర్చు చేయాలి.విశాఖ స్టీల్లో ప్లాంట్లో గత ఐదు నెలల నుంచి మూడు నెలల జీతాలు పైగా చెల్లించకుండా కార్మికులతో పనిచేయించడం దుర్మార్గం.గత సంవత్సరం బోనస్, ఇంటి అద్దె, లీవ్ జీతాలు చెల్లించలేదు. 2024 ఏప్రిల్ ఒకటి నుంచి కరెంట్ బిల్లు 16 రెట్లు ఒకేసారి యాజమాన్యంపెంచింది. ఆస్పత్రిలో డాక్టర్లు, మందులు లేవు. ఇతర ఏ స్టీల్ ప్లాంట్లో లేకపోయినా బయోమెట్రిక్ పేరుతో ఎటువంటి అనుమతులు అతి ముఖ్యఅవసరాలకు కూడా ఇవ్వడంలేదు. పై హక్కులన్నీ ఇతర స్టీల్ ప్లాంట్లో వున్నాయి. కావాలని విశాఖ స్టీల్ ప్లాంట్లో కార్మికులు ప్రయివేటీకరణకువ్యతిరేకంగా పోరాడుతున్నారన్న కక్షతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ప్రతి నిర్ణయం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్టీల్ శాఖనుంచి అమలుచేయిస్తున్నారు. కార్మికులు అశేషమైన త్యాగాలు చేస్తున్నారు. జీతాలు చెల్లించకపోయినా యూనిఫాంతో సహా కనీసమైన సౌకర్యాలు పని ప్రదేశంలోలేవు. అయినా దేశంలోనే ఇతర స్టీల్ ప్లాంట్లన్నింటి కంటే అధికంగా 110 శాతం ఉత్పత్తి సాధిస్తున్నారు. అనేక విభాగాల్లో ఐదువేల మందికార్మికులు రిటైరైనా, వీరి స్థానంలో కొత్తగా భర్తీ చేయకపోవడంతో ఉన్న కార్మికులు ఎంతో ఒత్తిడితో పనిచేస్తున్నారు. ఈ ఉత్పత్తి సాధించేకార్మికులకు జీతాలు చెల్లించకుండా పనిచేయాలనడం అత్యంత హేయం. లాభాలు రాలేదని, కార్మికులపై నెపం నెట్టడం అన్యాయం. కార్మికులుచేసే త్యాగంలో ఎన్డీఏ పాలకులు ఏమి త్యాగం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. గత మూడు సంవత్సరాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్లో నూరుశాతం వాటాలు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటి నుంచి ప్రభుత్వమే ముడిసరుకు రాకుండా ఆటంకాలు సృష్టించింది. స్టీల్ శాఖమంత్రి పరిధిలోని ఎన్ఎండిసి గనుల నుంచి ఇనుప ఖనిజాన్ని సరఫరా తగ్గించింది. ఆస్ట్రేలియా నుంచి కొనుగోలుచేసుకున్న కోకింగ్ కోలుగంగవరం పోర్టు నుంచి అదానిని అడ్డంపెట్టుకొని పోర్టు గోడ నుంచి స్టీల్ ప్లాంట్ లోపలకు రానీయకుండా 45 రోజులు పాటు ఆపించి,మూడువేల కోట్లు విశాఖ స్టీల్కు నష్టాలు రప్పించింది. విశాఖ స్టీల్ ప్లాంట్కు రావాల్సిన రైల్వే ర్యాక్లు రాకుండా అడ్డుకుంది. ఉత్పత్తి తగ్గించినష్టాల్లోకి నెట్టంది కేంద్ర ప్రభుత్వమే.ఒక వైపున 1600 మంది కార్మికులకు విఆర్ఎస్ ఇచ్చి పంపిస్తున్నది. దానికోసం రూ. 506 కోట్లు ఖర్చుపెడుతున్నది. కానీ కార్మికులకుజీతాలు ఇవ్వడానికి డబ్బుల్లేవని మొండిచేయి చూపిస్తున్నది. గత ఐదు సంవత్సరాల నుంచి నిర్వాసితులతో సహా ఒక్క కార్మికునిని కూడాఉద్యోగాల్లోకి తీసుకోలేదు. గత ఐదేళ్లలో ఐదువేల మంది కార్మికులు రిటైర్మెంట్, విఆర్ఎస్ ద్వారా బయటకు వెళ్లారు. నాలుగువేల మందికాంట్రాక్టు కార్మికులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇపుడున్న కార్మికులందరినీ తొలగించి కొత్తవారితో తక్కువజీతాలతో ప్రయివేటు కంపెనీలకు అవసరమైన పద్ధతిలో నడిపించే దానికి కార్మికుల తొలగింపునకు పాల్పడుతున్నది. ఉత్పత్తి పెంచి లాభాలొస్తేసెయిల్లో విలీనం చేస్తామని కేంద్ర ప్రభుత్వం పచ్చి అబద్ధాలు ఆడుతోంది. ఇతర స్టీల్ ప్లాంట్లన్నింటికీ సొంత గనులున్నాయి. విశాఖస్టీల్ ప్లాంట్కు సొంత గనులు ఇవ్వకుండా లాభాలు ఎలా వస్తాయి? రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్కు సొంత గనులుకేటాయింపుపై మాట్లాడకుండా ఆర్సెలార్ మిట్టల్కు సొంత గనులు కేటాయించాలని ప్రధానిని కోరడం చంద్రబాబు ప్రయివేటు అనుకూలతకుపరాకాష్ట.కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీ కేవలం పాత అప్పులు తీర్చడానికే ఉపయోగిస్తామని ప్రకటించింది. విశాఖ స్టీల్ప్లాంట్ను కేంద్ర ప్రభుత్వంఅమ్మాలనుకున్న ప్రయివేటు యజమానికి అప్పు భారం లేకుండా చేయడమే ఈ ప్యాకేజీ లక్ష్యం. ఈ ప్యాకేజీలో డబ్బులు కార్మికుల జీతాలకుచెల్లించరు. ముడిసరుకులైన ఇనుప ఖనిజం, బొగ్గు, కోకింగ్ కోల్ కొనుగోలు చేయడానికి ఉపయోగించరు. చివరకు నట్టు, బోల్టు కొనడానికికూడా ఈ డబ్బులు కేటాయించరు. ప్లాంట్ నిర్వహణకు ఈ ప్యాకేజీ నిధులు ఖర్చు పెట్టకుండా ఉత్పత్తి పెరగడం, లాభాల్లో నడవడం అసాధ్యం.మరో మూడు నెలల తరువాత లాభాలు రాలేదన్న పేరుతో ప్రయివేటు వ్యక్తులకు విశాఖ స్టీల్ ప్లాంట్ను అప్పగించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకుట్ర. ఈ ప్యాకేజిని విశాఖ స్టీల్ప్లాంట్ నిర్వహణకు ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.(ఆర్.కె.ఎస్.వి.కుమార్) (సి.హెచ్.నరసింగరావు)సిహెచ్. నరసింగరాత్రప్రధాన కార్యదర్శివిశాఖజిల్లా కమిటీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# విద్యార్థుల్లో అద్భుత మైన సృజనాత్మకత పెరిగింది : భీశెట్టి



**విజయనగరం రూరల్ , ఫిబ్రవరి 8( మేజర్ న్యూస్ )**

విద్యార్థుల్లో ఊహించని రీతిలో అద్భుతమైన సృజనాత్మక ఆలోచనలు పెరుగుతున్నాయని భవిష్యత్తు తరం కి ఇది ఎంతో ఉపయోగపడుతుంద లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శనివారం కోరుకొండ వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ సృజనోత్సవం కార్యక్రమంకి ప్రత్యేక అతిథి గా పాల్గొని జ్యోతి ని వెలిగించి ప్రారంభించిన అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నమూనాలను తిలకించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సైన్సు ఎగ్జిబిషన్ లో తయారు చేసిన ఆరు అంశాలు అద్భుతంగా ఉన్నాయని,స్వభావం మరియు స్థిరత్వం, ఆవిష్కరణ మరియు సాంకేతికత,మన చుట్టూ ఉన్న జీవితం,చరిత్ర సంస్కృతి, భూగోళ శాస్త్రం, వ్యవసాయం,ఆహార భద్రత, గణిత శాస్త్రం నమూనా, తదితర అంశాలపై పై విద్యార్థులు లోతుగా అధ్యయనం చేసి ప్రదర్శించారని ఆనందం వ్యక్తం చేశారు మరో అతిథి సైనిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ వింగ్ కమాండర్ కిరణ్ మాట్లాడుతూ చిన్న తనంలోనే విద్యార్థుల ప్రతిభకు తగిన ప్రోత్సాహం తల్లిదండ్రులు అందించాలని సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎదుర్కోవడానికి సరిపడే దృఢ సంకల్పం వారిలో నింపాలని కోరారు సృజనోత్సవం లో విద్యార్థులు సంతోషంగా పాల్గొన్నారని అభినందించారు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ లో వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్,ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డి వార్మింగ్ డే ను విజయవంతం చేయాలి: జిల్లా ప్రత్యేక అధికారి



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్):**

రక్తహీనత,పోషకాహారలోపం నివారణ,పిల్లల ఆరోగ్యం మెరుగుకు డీ-వార్మింగ్ డే కార్యక్రమం దోహదపడుతుందని , దీన్ని విజయవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమంపై సమన్వయ సమావేశం,అవగాహన కార్యక్రమాన్ని వైద్య,విద్య,అంగన్వాడీ సిబ్బందితో నర్సిపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ నెల 10న డీవార్మింగ్ డే కార్యక్రమంలో 1 సం. నుండి 19 సం. వరకు మొత్తం ఎంతమందికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నారు,ఇందులో అంగన్వాడీ కేంద్రంలో వేస్తున్న పిల్లలు ఎంతమంది,పాఠశాలలో వేయనున్న విద్యార్థుల సంఖ్య అందుకు అవసరమైన మాత్రలు లభ్యత,ప్రణాళిక వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమ నిర్వహణలో నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు.సిబ్బంది దగ్గరుండి పిల్లలు,విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలని,బాగా నమిలి మ్రింగేలా జాగ్రత్త పడాలన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు చేతులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు డాక్టర్ జగన్మోహన్ అవగాహన కల్పించారు. నులిపురుగుల సంక్రమణ వల్ల పిల్లలో పోషకాహారలోపం, రక్తహీనత,ఆకలి మందగించటం,బరువు తగ్గడం,కడుపు నొప్పి, వాంతులు,వికారం,నీరసం వంటి ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటారనీ, వాటిని నివారించడానికి ఆల్బెండజోల్ మాత్ర వేయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

# మన్యం బందుకు ఏఐఎస్ఎఫ్ మద్దతు




**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్):**

ఈ నెల 11 , 12వ తేదీన మన్యం బందుకు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి కుమర్ ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరణ చేయాలని చేసిన వ్యాఖ్యలు వ్యతిరేకిస్తూ ఆదివాసి గిరిజన సంఘాల ఏజెన్సీ బందుకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందేనని ఈ నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాన్ని కార్పొరేట్, శక్తులకు అప్పజెప్పే విధంగా ఉందని ఆరోపించారు.దీనివలన గిరిజనులు పూర్తిగా నష్టపోతారని వాపోయారు.గిరిజనులు పోరాడి సంపాదించుకుని హక్కులను కాల రాయడం సరికాదని హెచ్చరించారు.గిరిజనులపై చిన్నచూపు చూస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ సామాజిక







# భాధ్యత:నూతన డైరీ ఆవిష్కరణలో వక్తలు

**సీతమ్మ పేట విశాఖ పట్నం. ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :**

బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత`న డైరీ ఆవిష్కరణ సభలో వక్తలు పేర్కొన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రూపొందించిన నూతన డైరీ ఆవిష్కరణ సభ సీతమ్మ పేటలోని పౌర గ్రంథాలయంలో శనివారం జరిగింది,ఈ కార్యక్రమం ఫోరం అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ప్రధాన మంత్రి బాల్ పురస్కార అవార్డు గ్రహీత ఆకుల సాయి సంహిత,అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి బొల్లాప్రగడ శ్రీ సాహితి,జి.వి.ఎం.సి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామన రావు,సౌత్ ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్ కో ఆర్డినేటర్ పి.రామమోహన్ రావు,కే.జి.ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ డి.భాస్కర రావు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాంలు హాజరై డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులను ఉద్దేశించి జి.వి.ఎం.సి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామన రావు మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం వంటి సంస్థలు సూక్ష్మంగా దాగి ఉన్న బాలల హక్కుల పరిరక్షణ,ఉల్లంఘనాంశాలపై ప్రధాన దృష్టి సారించాలన్నారు.ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్ కో ఆర్డినేటర్ పి.రామ మోహన్ రావు మాట్లాడుతూ నేటికీ బాలల హక్కుల ఉల్లంఘనలు జరుగుతుండడం బాధాకరమని అన్నారు,వీటిని రూపు మాపాలంటే యావత్ సమాజం నుండే అవగాహన అవసరం ఉందని చెప్పారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి ఆర్ఎంఓ,డాక్టర్ డి.భాస్కర రావు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ అనేది కత్తి మీద సాము వంటిదని బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు నిర్మూలనతో పాటు బాలల సంక్షేమ కార్యక్రమాలపై చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం తనదైన శైలిలో వ్యవహరించి రాష్ట్రంలోనే చక్కని బాలల సంఘంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి బాల్ పురస్కార అవార్డు గ్రహీత ఆకుల సాయి సంహిత,అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి బొల్లాప్రగడ శ్రీ సాహితలు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా రోలర్ స్కేటింగ్ తదితర ఆటలను ప్రభుత్వం ప్రోత్సహించేలా చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం వంటి బాలల సంఘాలు విశేష కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం సభ్యులు కె.ఎల్లయ్య,బి.లవకుశ,శ్రీమతి ప్రవీణ,బి.సంతోష్,కరుణాకర్,ఎం.హరీష్ కుమార్,బచ్చు లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ ఫిష్ బొలోరా బోల్తా





**నక్కపల్లి,మేజర్ న్యూస్ ఫిబ్రవరి 8:**

వెంపాడు జాతీయ రహదారిపై లైవ్ ఫిష్ బొలోరా బోల్తా పడింది .శనివారం మధ్యాహ్నం కాకినాడ నుండి ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్, భద్రాద్రి కు లైవ్ ఫిష్ ను తీసుకు వెళ్తున్న మహేంద్ర బొలెరో వాహనం వెంపాడు వద్దకు వచ్చేసరికి టైరు పేలి బోల్తా పడింది .దీంతో చాపలు రోడ్డుపై పడ్డాయి. అదే సమయంలో వెనక నుండి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.దీంతో కొంత నష్టం వాటిల్లిందని డ్రైవర్ తెలిపారు .

# సమాజ మార్పుకి చదువే మూలం

## -గంటేడ గౌరినాయుడు, ప్రముఖ కవి, రచాయిత

## -ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష

## -ఎస్.మురళీమోహన్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు







**పార్వతీపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :**

అనుబాంబుల యుద్ధాలతో సమాజ మార్పు చందదని, మార్పును కోరుకునేది చదువు ఒకటేనని కావున సమాజంలో ప్రతి ఒక్కరు కచ్చితంగా చదువుకోవాలని, అదే పదునైన ఆయుధమని ప్రముఖ కవి రచాయిత గంటేడ గౌరినాయుడు అన్నారు. శనివారం పార్వతీపురం స్థానిక భాస్కర్ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహించారు. మొదటగా యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.మురళీమోహన్, గంటేడ గౌరినాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్, సింహాచలం, కళాశాల సిబ్బంది ఈ పరీక్ష ప్రశ్న పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంటేడ గౌరినాయుడు మాట్లాడుతూ నేటి విద్యార్థులు పరీక్షలు అంటేనే భయాందోళనకు గురవుతూ, చదువును మధ్యలోనే నిలిపివేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఇటువంటి నేపథ్యంలో విద్యార్థులకు కావలసింది, నైపుణ్యత శిక్షణలని అన్నారు. చదువకటే సమాజాన్ని మార్చగలదని, ఆ చదువుని ప్రతి విద్యార్థి ప్రేమించి ఆస్వాదించాలని అన్నారు.అనంతరం ఎస్.మురళిమోహన్ మాట్లాడుతూ పదోవ తరగతి చదువుతున్న విద్యార్ధిని విద్యార్దులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఈ ప్రజ్ఞ వికాస పరీక్ష దోహదపడుతుందని, ప్రపంచీకరణ విధానాలకు లోబడకుండా భవిష్యత్తు లక్ష్యసాధనకై కృషి చేయాలని, విద్యకు దూరంగా ఉన్న విద్యార్థులకు విద్యను అందించేటట్లుగా విద్యార్థుల యొక్క ఆలోచన మెరుగుపడాలని సూచించారు. పరీక్షల్లో ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏక దృష్టితో మంచి ఉతీర్ణత సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని, నేటి మారుతున్న విద్యా కాషాయికరణ విధానాలతో విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు పాలక ప్రభుత్వాలు చేపడుతున్నాయని అటువంటి భ్రమలకు లోబడకుండా, శాస్త్రీయ విద్యతో మెలగాలని అన్నారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్, సింహాచలం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల, విద్యారంగ సమస్యలతో పాటు విద్యార్థుల నైపుణ్యతను పెంచి, భవిష్యత్తు ఉన్నత చదువులకు ప్రోత్సహించేటట్లుగా వికాసం పరీక్షలు నిర్వహిస్తుందని, స్వాతంత్ర ఉద్యమ నాయకుల జీవిత చరిత్రలను ఆదర్శంగా చేపట్టాలని అన్నారు. అందులో భాగంగా ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రజ్ఞ వికాసం పరీక్షల్లో 6735 మంది విద్యార్థులు, 74 పరీక్ష కేంద్రాలలో పాల్గొన్నారని తెలిపారు. వీరిలో మొదటి స్థానంలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రైజ్ మనీ తో పాటు బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, సంధ్య, రాజేష్, సాయి, భాస్కర్, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరాములు వాలని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**మునగపాక ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్**



మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామాలయం ను శనివారం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, గత మూడు రోజులుగా అంగరంగ వైభవంతో, యజ్ఞలతో, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన తో కార్యక్రమాలు నిర్వహించారు, ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరిశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు నాగేశ్వరరావుమండల టిడిపి జనసేన అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం , సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, సీఈవో మల్ల సోమచంద్ర నాయుడు, సూరిశెట్టి రాము, బివి రమణ, డాక్టర్ బుద్ధ విశ్వనాథం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 11, 12 మన్యం బంద్ జయప్రదం చేయండి

### -బందుకు సహకరించాలని ఆర్టీసీ డిపో మేనేజరుకు వినతి ఆదివాసి గిరిజన సంఘం





**పార్వతీపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :**

గిరిజనుల హక్కుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను గిరిజనులందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా స్పీకర్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12 తేదీలలో జరిపే మన్యం బందును జయప్రదం చేయాలని శనివారం పార్వతిపురం స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా సమావేశం నిర్వహించారు. అనంతరం బందు రోజు బస్సులు నిలిపివేసి బందుకు సహకరించాలని పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ కు నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోలక అవినాష్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు నివసిస్తున్నారని, వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు, చట్టాలు కల్పించబడ్డాయని తెలిపారు. కొన్ని రోజుల క్రితం గిరిజన ప్రాంత అభివృద్ధికి 1/70 చట్టమే ఆటంకమని, వాటిని సవరణ చేయాలని స్పీకర్ అయ్యాను పాత్రుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంపై కార్పొరేట్ వ్యక్తులు డేగ కళ్ళతో కాలు దువ్వాలని ప్రయత్నం చేస్తున్న సందర్భంలో అయ్యన్నపాత్రుడు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం అమానుషమని మండిపడ్డారు. వెంటనే వ్యాక్యలను ఉపసంహరించుకున్నట్టు ప్రకటన విడుదల చేయాలని, రాష్ట్ర తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల స్పష్టమైన వైఖరి తెలపాలని, 1/70 చట్టాన్నికి రక్షణ కల్పించాలని, ఏజెన్సీలో వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయులు నియమక చట్టం చేయాలని, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘ జిల్లా నాయకులు మండంగి రమణ, రామారావు, కె.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## డీవార్మింగ్ డే కార్యక్రమానికి అంతా సిద్ధం

### -10న జిల్లా వ్యాప్తంగా నిర్వహణ

### -పార్వతీపురం డిఎంహెచ్ఓ ఎస్ భాస్కరరావు





**పార్వతీపురం,ఫిబ్రవరి8 మేజర్ న్యూస్ :**

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని(డీ వార్మింగ్ డే) పక్కగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. వైద్యాధికారులు, హెల్త్ సూపర్వైజర్స్ కు శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించనున్న డీవార్మింగ్ కార్యక్రమంలో 1 సం నుండి 19 సం. వరకు పిల్లలు,విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని,ముందస్తుగా సిద్ధం చేసిన ప్రణాళిక ప్రకారం అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం తర్వాత అల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్ర బాగా నమిలి మింగేలా జాగ్రత్త పడాలన్నారు.కేంద్రాల్లో స్వచ్ఛమైన త్రాగునీరు సిద్ధం చేసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు వయస్సు బట్టి నిర్దేశించించిన మోతాదు ప్రకారం వేయాలనీ,ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. పత్రికా,మీడియా ద్వారా కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా తెలియజేయాలన్నారు. డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,96,612 మంది పిల్లలు,విద్యార్థులకు 3,845 కేంద్రాల్లో డీవార్మింగ్ డే కార్యక్రమం నిర్వహించి ఆల్బెండజోల్ మాత్రలు వేయిస్తున్నామని ఇందులో 1 సం నుండి ఐదేళ్ల లోపు 55,234 పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో, 5సం. నుండి 19సం. వరకు 1,41,378 విద్యార్థులకు పాఠశాల,కళాశాలల్లో మాత్రలు వేస్తారన్నారు. నులిపురుగులు సంక్రమణ వల్ల రక్తహీనత,పోషకార లోపం,ఆకలి మందగించటం, బరువు తగ్గడం,కడుపునొప్పి,వాంతులు,వికారం,నీరసం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారనీ వాటి నివారణకు పిల్లలు,విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఏవైనా కారణాలచే ఆరోజు ఆల్బెండజోల్ మాత్ర వేయబడని పిల్లలకు ఈనెల 17న మాప్అప్ కార్యక్రమంలో పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే అన్ని కేంద్రాలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని, సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డిఐఓడా.నారాయణరావు,డిప్యూటీ డిఎంహెచ్ఓలు డా. కె.విజయపార్వతి, డా కెవిఎస్ పద్మావతి,ప్రోగ్రాం అధికారులు డా టి. జగన్మోహనరావు, డా పీఎల్. రఘుకుమార్,డా ఎం.వినోద్,డా శ్రీధర్,డిఎస్ఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లాప్టాప్ బహుకరించిన తోట వెంకట చలపతిరావు.

**పాయకరావుపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్.**




గుంటపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.75000 విలువగల లాప్టాప్ ను ఆ పాఠశాల పూర్వ విద్యార్థి తోట వెంకట చలపతిరావు(వాసం) బహుకరించారు. గుంటపల్లి గ్రామానికి చెందిన తోట వెంకట చలపతిరావు 1989-90 మధ్య ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించారు.వృత్తి రీత్యా ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామారావు,ఇతర ఉపాధ్యాయులు దాతకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గట్టెం గంగారావు, పోతంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కే కోటపాడు లో ఘనంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ట.

### -పాల్గొన్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి.



**కే కోటపాడు ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్)**

ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనతో కలిసిమెలిసి జీవించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రం కే కోటపాడు లో నూతనంగా నిర్మించిన వాసవి మాత దేవాలయ ప్రారంభం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తన అనుచరులతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత మూడు రోజులుగా చేస్తున్న ప్రత్యేక పూజలు శనివారంతో ముగిశాయి . స్థానిక పురోహితులు గోరు గుంత రమేష్ బాబు ఆధ్వర్యంలోని వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కోట్ల రాంబాబు, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నాచు మల్లికార్జునరావు, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు నేతృత్వంలో కార్యక్రమాలు జరిపారు. వేపాడ మండలం బానాదికి చెందిన చిన్న పిల్లల కోలాటం అందరినీ అలరించింది. మధ్యాహ్నం భారీ అన్నదానం జరిగింది. మండల వాసవి క్లబ్ సభ్యులు, వైశ్య సోదరులందరూ కుటుంబాల సమేతంగా పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

### -యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**



ప్రభుత్వ పాఠశాలలను గత ప్రభుత్వం జీవో నంబర్ 117 పేరుతో విచ్ఛిన్నం చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం కొన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా మార్చి ,మిగిలిన వాటిని ఫౌండేషన్ స్కూల్స్ గా మార్చే ప్రయత్నం చేస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే బాధ్యత తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులపైనే ఉందని అన్నారు. నెల్లిమర్లలో యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో 12,500 ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయని, వీటిలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం లేదని, ప్రస్తుతం మోడల్ స్కూల్స్ స్థాపిస్తామని చేస్తున్న కసరత్తులో మరిన్ని ఎక్కువ పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం పిల్లల సంఖ్య ఎక్కువ ఉన్నచోట మోడల్ ప్రైమరీ స్కూల్స్ గా మార్చాలని, మిగిలిన పాఠశాల ప్రాథమిక పాఠశాలలని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకాన్ని కలిగించడానికి తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కలవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యార్థులను తయారుచేసే బాధ్యత తీసుకుంటామని హామీని వారికి ఇవ్వాలని సూచించారు. తద్వారా ప్రభుత్వ బడిలో పిల్లల్ని చేర్పించాలని, ప్రభుత్వ బడి బలోపేతానికి కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ ను తక్షణమే నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉద్యమాలతో పాటు ప్రజల పక్షాన నిలబడే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బలపరిచిన కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని కోరారు.

## డీవార్మింగ్ డేకార్యక్రమానికి ఏర్పాట్లు

### -వైద్యాధికారిడాక్టర్ కయనీ కరోతు సాగర్ వర్మవెల్లడి....

### -నులిపురుగులు నిర్మూలించడం కార్యక్రమం యొక్క ఉద్దేశం

### -కార్యక్రమం విజయవంతంకు చర్యలు డాక్టర్ సాగర్ వర్మ

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**



ఈనెల 10వతేదీన నిర్వ హించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) కార్యక్రమానికి సంబం ధించి ఏర్పాట్లు పూర్తి చేశామని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కయని కరోతు సాగర్ వర్మ వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. డీ వార్మింగ్ డే కార్యక్రమ%శీ%లో భాగము గా సంవత్సరము నుండి 19 సంవత్సరముల లోపు వయస్సు వారికి ఆల్బెండజోల్ మాత్రలను వేయించి నులి పురుగులను నిర్మూ లించడం ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. తద్వా రా పిల్లల్లో రక్తహీనత నివారణ, వారి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని చెప్పారు. కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు ఇప్పటికే వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలను అంద జేయడం జరిగిందన్నారు. అదే విధం గా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లతో పాటు, అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు ఈమాత్రలను వేయించడం జరుగుతుందన్నారు

## గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ జాతర ఖరారు చేసిన గ్రామ పెద్దలు



**పాచిపెంట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

మే నెల 12 13 14 తేదీలలో పాచిపెంట గ్రామానికి సంబంధించిన గ్రామ దేవత శ్రీ నూకలమ్మ జాతర మహోత్సవ తేదీలను స్థానిక నూకాలమ్మ దేవాలయం వద్ద శుక్రవారం గ్రామ్ పెద్దలు సమావేశం ఏర్పాటు చేసి జాతర తేదీలను ఖరారు చేసినట్లు పాచిపెంట రెండవ ఎంపీటీసీ దండి ఏడుకొండలరావు, మాజీ జిల్లా వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావులు తెలిపారు. శ్రీ నూకలమ్మ జాతర మహోత్సవ వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 23వ తేదీన అనగా ఆదివారం దేశమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు, ఏప్రిల్ 13వ తేదీన పాచిపెంట గ్రామ దేవతల అయినటువంటి ముగ్గురు అమ్మవార్లకు మొక్కులు చెల్లింపులు, 29వ తేదీన మంగళవారం ముత్యాల అమ్మవారి అణుపు పండుగ, మే 12వ తేదీన సోమవారం అమ్మవారు తోలేళ్లు, 13వ తేదీన మంగళవారం గ్రామదేవత శ్రీ నూకాలమ్మ పండుగ మహోత్సవం, మే 14వ తేదీన బుధవారం అనుపు పండుగ, మే 18వ తేదీన ఆదివారం లేదా 20వ తేదీ మంగళవారం దేశమ్మ తల్లి అమ్మవారి ఆనపు పండుగలు జరుగునని తెలిపారు. మే నెల లో మూడు రోజులు పాటు నిర్వహించినటువంటి పాచిపెంట గ్రామ దేవత శ్రీ నూకలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో సంస్కృతిక కార్యక్రమాలు మరియు ఊరేగింపులు భారీ స్థాయిలో జరుగునని తెలిపారు.

## వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్



**బాడంగి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

మండలంలో ఈ నెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు వికలాంగుల పింఛన్లను వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఆయన సూర్య ప్రతినిధితో చర్చని ద్వారా మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ పెన్షన్లు బాడంగి మండలం కి 1101 రావడం జరిగిందని మెంటల్ రిటార్డేషన్ 102 పెన్షన్లు వచ్చాయని వీరికి మార్చి నెల 18 మరియు 19వ తేదీల్లో విజయనగరంలో ఉన్నటువంటి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వెరిఫికేషన్ నిర్వహించబడును అని అలాగే మెంటల్ ఇల్నేస్ సంబంధించిన పెన్షన్లు 36 వచ్చాయని వీరికి ఏప్రిల్ 17వ తేదీన గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ విజయనగరంలో వెరిఫికేషన్ నిర్వహిస్తారు .అలాగే లోకో మోటార్ హ్యాండీక్యాప్డ్ కు సంబంధించి 486 పెన్షన్లు వచ్చాయని ఇవి మార్చి 19 నుండి జూన్ 9 వరకు రాజాం ఏరియా హాస్పిటల్ లో వెరిఫికేషన్ నిర్వహించవలసి ఉందని కంటికి సంబంధించిన వెరిఫికేషన్ పెన్షన్లు 255 రావడం జరిగిందని వీటిని ఫిబ్రవరి 11 నుండి అదే నెల 24వ తేదీ వరకు రాజాం ఏరియా హాస్పిటల్ లో వెరిఫికేషన్ నిర్వహిస్తారు వినికిడి సంబంధమైనటువంటి వెరిఫికేషన్ పెన్షన్లు 222 రావడం జరిగిందని ఇవి మార్చి 19 నుండి ఏప్రిల్ రెండో తేదీ వరకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో టీం వన్ వాళ్లు వెరిఫై చేస్తారని ఆయన తెలిపారు ఈ వెరిఫికేషన్ కి హాజరైన లబ్ధిదారులు అందరు కూడా పెన్షన్ వెరిఫికేషన్ నోటీస్ ఫుల్ అప్డేటెడ్ ఆధార్ కార్డ్, సదరం సర్టిఫికెట్, ఓల్డ్ మెడికల్ హిస్టరీ కి సంబంధించిన రికార్డ్ మరియు ఉపయోగిస్తున్న మందుల చీటీ పట్టుకుని వెళ్లాలి అని ఆయన అన్నారు

## హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్



**మునగపాక ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్**

మండలంలో నాగులపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం మధ్యాహ్న భోజన పథకంలో వండిన వంటకాలను మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు రుచి చూసి, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, రెండవ శనివారం సెలవు దినం అయినప్పటికీ పదవ తరగతి వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు భాగంగా, రెండవ శనివారం తహసిల్దార్ కార్యాలయం సెలవైనప్పటికీ, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, వీఆర్వో నూక సూరి వచ్చి స్వయంగా పరిశీలించి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం తయారుచేయాలని, అలాగే విద్యార్థులు కూడా ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని, అటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు, అలాగే ఈ కార్యక్రమంలో హై స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి మురళి నూకాలయ్య, హెచ్ఎం శంకర్రావు, ఉపాధ్యాయులు వసంత, శివ ప్రసాద్, భోజన పథకం నిర్వహకులు మంగ, మల్ల ధిలక్ష్మి, లక్ష్మీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణతో పార్టీని నలు దిశల వ్యాప్తి చేద్దాం.



**కే కోటపాడు ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్)**

క్రమశిక్షణతో, ఒకే దేశం ఒకే చట్టం ఒకే ప్రజ నినాదంతో భారతదేశ నలు దిశలా విస్తరించిన బిజెపి కార్యకర్తలుగా జీవించడం మనందరికీ గర్వకారణం అని మాడుగుల నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి మేడపురెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక బిజెపి కార్యాలయంలో శనివారం ఆయన మండల బిజెపి అధ్యక్షురాలు పైల అమ్మాజీ అధ్యక్షతన మండల స్థాయి పూర్తి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శులుగా సబ్బవరపు శివ, కూండ్రపు గంగునాయుడు, ఉపాధ్యక్షులుగా భూపతి లక్ష్మి జనపరెడ్డి సూర్యనారాయణ బండారు సత్యనారాయణ పాత్రుడు, గజ్జి అప్పలనాయుడు, శరగడం సన్యాసినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యదర్శులుగా మరడాన మంగ బండారు శ్రీరామమూర్తి, కోశాధికారిగా ఇమంది సన్యాసిరావు బిజెపి యువమోర్చా సభ్యులుగా కోటాన అశోక్ బొడ్డు శ్రీరామమూర్తి మతల పైడితల్లి పల్ల శ్రీనివాస్ బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడిగా గాలి ప్రకాష్ బిజెపి కిసాన్ మోర్చా ఇన్చార్జిగా సిరికి శ్రీరామమూర్తి ఎన్నికయ్యారు. మాజీ బిజెపి మండల అధ్యక్షులు కొట్టాన ఈశ్వరరావు సీనియర్ బిజెపి నాయకులు చల్లా సత్యనారాయణ మూర్తి, వర్రి వెంకటరావు, గజ్జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అవినీతి పార్టీలకు చెంప దెబ్బలా ఢిల్లీలో బిజెపి గెలుపు అవినీతి పార్టీలకు ఢిల్లీ ప్రజలు చెంప దెబ్బ కొట్టారని మండల బిజెపి అధ్యక్షురాలు పైల అమ్మాజీ అన్నారు. ఢిల్లీలో బిజెపిని గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు మరో మారు ఆమోదించారని దీంతో అధికారాన్ని అప్పగించారని స్పష్టం చేశారు. వికసిత్ భారత్ లక్ష్యంతో పనిచేస్తున్న బిజెపికి ప్రజలు తమ పూర్తి మద్దతును ఇచ్చారని వారి నమ్మకాన్ని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మజ్జి శ్రీను ని కలిసిన జీవీఎంసీ 2వ వార్డు నాయకులు



**తగరపువలస, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ :**

నీలాపు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జి. వి. ఏం. సి. 2వ వార్డ్ వై. ఎస్. ఆర్. సి. పి. సీనియర్ నాయకులు శీరపు అప్పల రెడ్డి, కార్మిక సంఘం నాయకులు దల్లి అప్పల రెడ్డి, నాయకులు బోర రామారావు, వేమల అప్పల రెడ్డి, కొల్లి ఎర్రయ రెడ్డి,సంతపేట వైస్సార్సీపీ సీనియర్ నాయ కులు ఉప్పాడ అప్పల రెడ్డి, చెట్ల కొత్తయ్య రెడ్డి, చెట్ల త్రినాధ్ రెడ్డి, చెట్ల పైడి ఎల్లయ్య రావు రెడ్డి, 2 వ వార్డు యువకులు, భీమిలి నియోజక వర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాస్ ( చిన్న శ్రీను) ని మర్యాదపూర్వకంగా సుమారుగా 50 మ%శీ%ది అభిమానులు కార్యకర్తలు నాయకులు కలిశారు.

## ఘనంగా ప్రారంభమైన.. బాబా ఖాదర్ షా వలీ 66వ ఉరుసు మహోత్సవం





**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

సూఫీ అధ్యాత్మిక చక్రవర్తి, హజరత్ సయ్యద్ షహిన్ షా బాబా ఖాదర్ వలీ (ర.అ.) వారి 66వ సూఫీ సుగంధ సుమహోత్సవాలు శనివారం బాబామెట్ట దర్గా, దర్బార్ షరీఫ్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు శనివారం ఉదయం 6 గంటలకు పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో ఉరుస్ మహోత్సవాలు మొదలయ్యాయి. అనంతరం ఖాదర్ బాబా దర్బార్ నుంచి ఆయన ప్రియ శిష్యులు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదర్ బాబా వారి సూఫీ ఆధ్యాత్మిక వారసులు చీమలపాడు దర్గా పీఠాధిపతి మొహమ్మద్ ఖ్వాజా మోహియునుద్దీన్ షా తాజ్ ఖాదరి, విజయనగరం సూఫీ దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి డా. మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ నేత్రుత్వంలో అశేష బాబా భక్తులు, ప్రేమికులతో కలిసి ఫకీర్ మేళా, డప్పు వాయిద్యాలతో మెట్టపై ఉన్న ఖాదర్ బాబా దర్గాకు ఊరేగింపుగా వెళ్లి బాబా దివ్య సమాధికి సుగంధ పరిమళ ద్రవ్యాలను, పూలు, గజమాలలుతో చాదర్ సమర్పణ గావించారు. విశ్వ శాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేసి దర్గా సన్నిధిలో జెండా స్థాపన చేసి ఉరుసు మహోత్సవాలను ప్రార్ధనలతో ఘనంగా ప్రారంభించారు. అనంతరం భారీగా తరలి వచ్చిన భక్తుల కోసం దర్బార్ లో ఏర్పాటు చేసిన బారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధనను ఖ్వాజా బాబా ప్రారంభించి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సూఫీ పీఠాధిపతి సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా ఖాదరి భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ఉరుసులో ప్రధాన ఘట్టం ఆదివారం జరుగుతుందని తెలిపారు. ఖాదర్ షా వారు జీవించి ఉన్న కాలంలో చిత్రీకరించిన ఆయన చిత్ర పటాన్ని చాదర్, పూలు, సుగంధ ద్రవ్యాలతో ఒక ప్రత్యేక వాహనంపై ఉంచి నషాన్, చాదర్, సందల్ షరీఫ్ లతో, ఫకీర్ మేళా ఖవ్వాలీలతో దర్బార్ షరీఫ్ నుంచి నగర పుర వీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అశేష భక్తుల కోసం భారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధన అర్ధ రాత్రి వరకు నిర్విరామంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం చాదర్ సమర్పణ, దస్తార్ బందీ, భక్తులకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ కార్యక్రమాలతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని ఖాజా బాబు తెలిపారు. ఖాదర్ బాబా ఆధ్యాత్మిక విప్లవ కారుడు : సజ్జదా నషీన్ ఖ్వాజా మోహియునుద్దీన్భారత్ దేశంలో 850 ఏళ్ళ క్రితం హజరత్ బాబా ఖ్వాజా మోహియునుద్దీన్ ద్వారా సూఫీ సంప్రదాయమనే ఆధ్యాత్మిక విప్లవం వచ్చిందని ఆ మార్గంలో ఉద్భవించిన అధ్యాత్మిక విప్లవకారుడు హజరత్ బాబా ఖాదర్ వలి అని కీర్తించారు. ఆయన ద్వారా 1900 నుంచి 1961 వరకు విజయనగరంలో అధ్యాత్మిక విప్లవం పురుడుపోసుకుందన్నారు. ఈ ఆధ్యాత్మిక విప్లవం ద్వారా ఖాదర్ బాబా అనేక మంది ముస్లిం, ముస్లిమేతరులను సూఫీ పరంపర వారసులుగా తీర్చిదిద్దారని అన్నారు. అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తిని ఫరీద్ మస్తాన్ అవులియాగాను , ఖమ్మంలో బెల్లంకొండ లక్ష్మి నారాయణను బాబా అజీమ్ ఖాన్ గా, మారుమూల కృష్ణా జిల్లా చీమలపాడులో ఒక బాలుడిపై తన కృపా కటాక్షాల నుంచి అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబాగాను తయారు చేసారని అన్నారు. విజయనగరం ఖాదర్ బాబా దర్గా విశ్వ శాంతికి నిలయమని, జాతీయ సమైక్యతకు చిరునామా అని, ప్రేమ, సత్యం, దయ అనే అధ్యాత్మిక పునాదు రాళ్లతో ఈ పుణ్య క్షేత్రం నిర్మితమైందని అన్నారు.

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన

### -వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించాలి ఎస్ఐ. ఎం రాజేష్.



**సీతానగరం ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించు కోవాలని అదే విధంగా రహదారి నిబంధ నలను పాటించాలని సబ్ ఇన్స్పెక్టర్ ఎం రాజేష్ అన్నారు. స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద శనివారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు రహదారి నియమ నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన వాహన దారులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోధకులు విధిగా లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు హెల్మెట్ ను ధరించాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పని ఈసందర్భంగా ఎస్సై హెచ్చ రించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు తదితర వాహన చోదకులు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చేవరకు బాధ్యతగా వ్యవహరిం చాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు ఇల్లాపు వెంకట్ జగన్ కుటుంబాన్ని పరామర్శించిన ఇన్చార్జ్ మజ్జి శ్రీను



**ఆనందపురం ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట జగన్ కుటుంబాన్ని భీమిలి వైకాపా ఇంచార్జ్ మజ్జి శ్రీను పరామర్శించారు. వెంకటాపురం గ్రామానికి చెందిన జగన్ తండ్రి అప్పలస్వామి ఇటీవలె మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మండల జడ్పిటిసి కోరాడ వెంకటరావు, పార్టీ అధ్యక్షులు బంకు సత్యం, వైస్ ఎంపీపీ శ్రీను, గండిగుండం సర్పంచ్ శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ గద్దెపై బిజెపి జెండా

### -హర్షం వ్యక్తం చేసిన బిజేపి భీమిలి నియోజకవర్గం కన్వీనర్ రామానాయుడు -సంబరాల్లో నియోజకవర్గ బిజెపి శ్రేణులు

**భీమునిపట్నం, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ :**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారతీయ జనతా పార్టీ రోజు రోజుకు ప్రధాని మోదీ గారి నాయకత్వంలో ఎంత బలంగా తయారవుతున్నదో, మధ్య తరగతి ప్రజలు ప్రధాని మోదీ పట్ల ఎంతనమ్మకంగా వున్నారో తెలియజేస్తుందని, లిక్కర్ స్కాంతో అవినీతిలో పూర్తిగా కూరుకుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీకి డిల్లీ ప్రజలు తగిన బుద్ది చెప్పారని, ఈ విజయంతో డిల్లీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు కానుండడం వలన డిల్లీ మరింతగా అభివృద్ధి చెందుతుందని, రానున్న రోజుల్లో ఏపి లో కూడా భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు తెలియజేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాటి పరిమితికి లోబడి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకోవాలని ఆదేశించారు.

## సన్ స్కూల్ లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం






**భీమునిపట్నం, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ :**

భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సన్ స్కూల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే స్థానిక సన్ స్కూల్ నందు శనివారం ఉచిత మెగా కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో సుమారు 159 మంది కంటి పరీక్షలు చేయించుకొనగా, వీరిలో 55 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగినది. అదేవిధంగా కళ్ళజోడు అవసరం అయిన 37 మంది పేద వృద్ధులకు త్వరలో ఉచిత కళ్ళజోడు ఇవ్వడం జరుగుతుందని భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బందితోపాటు,డాక్టర్ ఎ .రుచిత,డాక్టర్ బి.వివేక్ వర్మ,బి. ఎన్ డబ్ల్యు. సభ్యులు గంటా నూకరాజు, ముసునూరి సూర్య శ్రీనివాస్, బసవ కృష్ణమూర్తి, వెంపాడ శ్రీనివాసరెడ్డి,వాండ్రాసి సతీష్ పాల్గొన్నారు. శ్రీమతి లక్ష్మీ లావణ్య సౌజన్యంలో బ్లిస్ క్యాటరింగ్ వారు మరియు సన్ స్కూల్ ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ పూర్తి సహాయ సహకారములు అందించారు.

## కూటమి ప్రభుత్వం లో మారుమూల గ్రామాలలో రోడ్లు.



**కొయ్యూరు ఫిబ్రవరి 8మేజర్ న్యూస్ :**

బూదరాళ్ళ పంచాయితి కన్నవరం గ్రామాన్ని సందర్శించి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు..... యూనిట్ ఇంచార్జి కూనిశెట్టి చంద్రరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాడి ఏడు నెలలు సమయంలోనే బుదరాళ్ళ పంచాయతీ లోకన్నవరం నుంచి వంతమర్రి. పిట్టలపాడు. కరిమండ వరకు తారు రోడ్డు పనులు జరుగుతున్నాయనిఅలాగే పోకల పాలెం. గొడుమలంక. వరకు రోడ్డు కలవర్టు పనులు . అలాగే బోడుదేవుల గాటి నుంచి కొత్త పల్లి, సల్దిగడ్డ,చీడిపల్లి గ్రామాల మీదుగా పోకాలపాలెం రోడ్ వరకు పంచాయతీలో పలు గ్రామాలు రోడ్లు అభివృద్ధి పదంలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఐదు సంవత్సరాల పూర్తయ్యే లోపు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,నరేంద్ర మోడీ, ఆధ్వర్యంలో ప్రతి ఒక్క గ్రామానికి రోడ్లు వేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న నలుగురు అరెస్టు



**రావికమతం ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :**

కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని రావికమతం ఎస్సై ఎం. రఘువర్మ శనివారం తెలిపారు. మండలంలో కొట్నాబిల్లి గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారని స్పష్టమైన సమాచారం మేరకు తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టగా కొట్నాబిల్లి నిర్మానుష్య ప్రాంతంలో కోడి పందేలు ఆడుతూ నలుగురు పట్టుబడ్డారని ఎస్సై చెప్పారు. వీరి నుంచి రెండు కోళ్ళు 1730 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

## ఘనంగా దేవుడు బాబు యాత్ర దేవుడు బాబును దర్శించుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన




**రామభద్రపురం మేజర్ న్యూస్**

మండల పరిధిలో కొండ కేంగువగ్రామంలో శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా జరిగిన దేవుడు బాబు యాత్ర ఘనంగా నిర్వహించారు ప్రతి ఏట ఈ దేవుడు బాబు యాత్ర నిత్యానంద స్వామి గాఎంతో వైభవంగా నిర్వహిస్తారు ఉదయం నుంచి దేవుడు బాబుకు భక్తులు పూజలు అభిషేకాలు మొక్కులు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు ఈ ప్రాంత ప్రజలకు దేవుడు బాబు అంటే ఎంతో నమ్మకం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రాంతం ప్రజలు తోపాటు చుట్టుపక్క గ్రామాలు నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలో పాల్గొంటారు విజయనగరం విశాఖపట్నం రాజమండ్రి ఒరిస్సా నుండి ఈ యాత్రకు భక్తులు వస్తుంటారు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన ఈ దేవుడు బాబును దర్శించుకుని పూజలు చేశారు అనంతరం సామాన్య భక్తుల క్యూ లైన్ నిలబడి ప్రసాదం స్వీకరించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంచుపల్లి సుజాత గ్రామ పెద్దలుఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దేవుడి బాబుయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రామభద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెల్లనప్రసాదు సర్పంచ్ ప్రతినిధి కంచపల్లి కోటీశ్వరరావు మాజీ సర్పంచ్ సిరిపురం శ్రీనివాసరావు గ్రామ పెద్దలు బేవర ప్రసాద్ రెల్లి సత్యం ఎక్స్ ఎంపిటిసి కంచపల్లి రాము ఏఎస్ఐ ఆర్ అప్పారావు పోలీస్ కానిస్టేబుల్ రవి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముగిసిన శ్రీ వాసవి శత జయంతి ఉత్సవాలు.

### -కన్నుల పండువగా మహా కుంభాభిషేక మహోత్సవం.




**అనకాపల్లి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి (వాసవి) దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా మహా కుంభాభిషేక మహోత్సవ భీష్మ ఏకాదశి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ మండపంలో (1001) ఏకోత్తర సహస్త్ర కలశ మండపారాధన నిర్వహించారు. విగ్నేశ్వరపూజ పూర్ణాహుతి, పరమహంస తమిళనాడు కుర్తాళం, సిద్దేశ్వరపేట ఉత్తరాధికారి శ్రీ దత్తీశ్వరానంద భారతీ స్వామి వారిచే శ్రీ వాసవి మాత మూల విరాట్ విగ్రహానికి అభిషేకలు నిర్వహించి, ఆలయంలో వంద సంవత్సరాల క్రితం స్థాపించిన ఆలయ శిఖరానికి స్వామివారు మహా కుంభాభిషేకము నిర్వహించారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు శ్రీ వాసవి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. భారీ అన్న సమారాధన కూడా ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. సాయంత్రం శ్రీ నగరేశ్వర స్వామి జనార్ధన్ స్వామివార్ల వార్షిక తిరు కల్యాణ మహోత్సవం, పుష్పయాగం, నీ రాజుల మంత్రపుష్పం పై కార్యక్రమాలు అన్ని రేజేటి శ్రీరామ చార్యులు సంపూర్ణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి వీర వెంకట సత్యనారాయణ మూర్తి బేబీ, కొండమంచిదిలి కమలాకర శ్రీరామ్ ప్రసాద్ కమల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్టా శతజయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహయ కార్యదర్శి గ్రంధి వి. వి.యుఎస్.మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో తయారుచేసిన పోషకాహారం పంపిణీ



**రావికమతం ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :**

చిన్నపిల్లలకు చిరుధాన్యాలతో తయారుచేసిన ఘన పోషకాహారం ఎదుగుదలకు ఉపయోగపడుతుందని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ విమల బీర తెలియజేశారు. మేడివాడ అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో పోషక ఆహార తయారీ పై అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు తల్లిపాలు మాన్పించిన వెంటనే చిరుధాన్యాలతో తయారుచేసిన ఘన పోషక పదార్థాన్ని ఆహారంగా ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ ఆహారం చిన్నపిల్లల్లో మానసిక శారీరిక ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ రాజకుమార్ చిరుధాన్యాలతో పోషకాహార పదార్థం తయారీ లో కీలక పాత్ర పోషించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పుష్ప దేవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరా ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించిన పోలీసులు.



పాయకరావుపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్.

పాయకరావుపేటలో అసాంఘిక కార్యక్రమాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో శనివారం పోలీసులు డ్రోన్ కెమెరా ద్వారా నిఘా పెట్టి ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు,పాయకరావుపేట సి.ఐ జి. అప్పన్న,ఎస్.ఐ పురుషోత్తం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి యాత్రను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే



చీపురుపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:

చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర మహోత్సవాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. తన కార్యాలయంలో శనివారం అమ్మవారి జాతర మహోత్సవ ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2, 3, 4 తేదీల్లో నిర్వహించే జాతరలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని సహకరించి జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. మూడు రోజుల పాటు భక్తులను అలరించే కార్యక్రమాలతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, సభ్యులు, పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసలు నాయుడు గెలుపు కొరకు ప్రచారం.



పాయకరావుపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడును గెలిపించాలంటూ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి.గోపీనాథ్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిఆర్టియు మరియు మిత్ర సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న శ్రీనివాసులు నాయుడుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు ఏ.ప్రకాష్,ప్రధాన కార్యదర్శి పి.హరికృష్ణ,నాయకులు మహేష్, వీరభద్రరావు,సత్యనారాయణ,క్రాంతి కుమార్,ఖాజీ బాబు,సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు.



పాయకరావుపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్.

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించటంతో పాయకరావుపేట బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీ రంగం రమేష్ ఆధ్వర్యంలో శ్రీ రాంపురం గ్రామంలో బిజెపి శ్రేణులు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టి బాణసంచాను కాల్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మంచాల గాంధీ,టౌన్ అధ్యక్షుడు కువ్వల కుమార్,కోనే రంగయ్య స్వామి,మంతెన నరసింహమూర్తి,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ జాతర ఖరారు చేసిన గ్రామ పెద్దలు



పాచిపెంట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:

మే నెల 12 13 14 తేదీలలో పాచిపెంట గ్రామానికి సంబంధించిన గ్రామ దేవత శ్రీ నూకలమ్మ జాతర మహోత్సవ తేదీలను స్థానిక నూకాలమ్మ దేవాలయం వద్ద శుక్రవారం గ్రామ్ పెద్దలు సమావేశం ఏర్పాటు చేసి జాతర తేదీలను ఖరారు చేసినట్లు పాచిపెంట రెండవ ఎంపీటీసీ దండి ఏడుకొండలరావు, మాజీ జిల్లా వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావులు తెలిపారు. శ్రీ నూకలమ్మ జాతర మహోత్సవ వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 23వ తేదీన అనగా ఆదివారం దేశమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు, ఏప్రిల్ 13వ తేదీన పాచిపెంట గ్రామ దేవతల అయినటువంటి ముగ్గురు అమ్మవార్లకు మొక్కులు చెల్లింపులు, 29వ తేదీన మంగళవారం ముత్యాల అమ్మవారి అణుపు పండుగ, మే 12వ తేదీన సోమవారం అమ్మవారు తోలేళ్ళు, 13వ తేదీన మంగళవారం గ్రామదేవత శ్రీ నూకాలమ్మ పండుగ మహోత్సవం, మే 14వ తేదీన బుధవారం అనుపు పండుగ, మే 18వ తేదీన ఆదివారం లేదా 20వ తేదీ మంగళవారం దేశమ్మ తల్లి అమ్మవారి ఆనపు పండుగలు జరుగునని తెలిపారు. మే నెల లో మూడు రోజులు పాటు నిర్వహించినటువంటి పాచిపెంట గ్రామ దేవత శ్రీ నూకలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో సంస్కృతిక కార్యక్రమాలు మరియు ఊరేగింపులు భారీ స్థాయిలో జరుగునని తెలిపారు.

# గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లాప్టాప్ బహుకరించిన తోట వెంకట చలపతిరావు.




పాయకరావుపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్.

గుంటపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.75000 విలువగల లాప్టాప్ ను ఆ పాఠశాల పూర్వ విద్యార్థి తోట వెంకట చలపతిరావు(వాసు) బహుకరించారు. గుంటపల్లి గ్రామానికి చెందిన తోట వెంకట చలపతిరావు 1989-90 మధ్య ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించారు. వృత్తి రీత్యా ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామారావు,ఇతర ఉపాధ్యాయులు దాతకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గట్టెం గంగారావు, పోతంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.



## -బుదరాయవలస ఎస్సై లోకేశ్ కుమార్ పిలుపు.

మెరకముడిదాం ఫిబ్రవరి 7 మేజరు న్యూస్

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని బుదరాయవలస ఎస్ఐ లోకేశ్ కుమార్ శుక్ర వారం పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మెరకముడిదాం మండలంలో వివిధ ప్రాంతాల్లో "సంకల్పం సంకల్ప రథం" నిలిపి, మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందన్న విషయాన్ని గుర్తు చేసారు., సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుంది అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఎస్సై లోకేష్ కుమార్ వివరించారు. ఇప్పుడు చాలా వరకు మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారని అన్నారు. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఎస్సై లోకేశ్ కుమార్ పిలుపునిచ్చారు.

## వరుసగా మూడోసారి బిజెపి పార్టీ అధ్యక్షుడుగా చిన్న



రావికమతం ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :

మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా తిరిగి గూటాల చిన్న ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడివాడ గ్రామంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో టి.అర్జాపురం గ్రామానికి చెందిన గూటల చిన్న తిరిగి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు, కార్యదర్శిగా కనబడ గ్రామానికి చెందిన దంట్ల సత్యనారాయణ కోశాధికారిగా ఎన్ బాబురావు ఎన్నికయ్యారు.

# చట్టాలపై అవగాహన.



ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :

వి మాడుగుల మాడుగుల గర్ల్స్ హాస్టల్ విద్యార్థిని లు కు వ్యక్తిగత క్రమశిక్షణ పై మరియు చట్టాలపై అవగాహన నిర్వహించారు విద్యార్థినిలకు క్రమశిక్షణ గల చదువు చదువుకొని అవగాహన తెలుసుకోవాలని చదువుతోపాటు క్రమశిక్షణగా ఉండాలని ఎస్సై నారాయణరావు ఆధ్వర్యంలో మాడుగుల పోలీస్ స్టేషన్ మహిళా పోలీస్ వారు వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు

# కేకే లైన్, అరకు సహా విశాఖ రైల్వే డివిజన్‌లో కొనసాగించాలి సిపిఎం డిమాండ్




విశాఖపట్నం ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :

విశాఖపట్నం కేంద్రంగా విశాఖ డివిజన్ తో కూడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయించడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ స్వాగతిస్తున్నది. దశాబ్దాలుగా సిపిఎం, వామపక్షాలు, ప్రజా సంఘాలు, రైల్వే ఉద్యోగ సంఘాలు, ఉత్తరాంధ్ర ప్రజల సమైక్య పోరాటం, ప్రజా ప్రతినిధుల కృషి విజయం ఇది. ఈ పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని సిపిఎం అభినందిస్తున్నది. కేకేలైన్, అరకు తో సహ పాత వాల్తేరు డివిజన్ మొత్తాన్ని నూతన విశాఖ డివిజన్‌లో కొనసాగించాలని,రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డును విశాఖలో ఏర్పాటుచేయాలని, సౌత్‌కోస్ట్ జోన్‌కు అవసరమైన నిధులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నేడు విశాఖ రైల్వే స్టేషన్ వద్ద కార్యక్రమం నిర్వహించింది. ఈసందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు నిర్ణయించడం హర్షనీయమన్నారు. ఈ జోన్ నిర్మాణం, కార్యకలాపాలు సకాలంలో చేపట్టేందుకు అవసరమైన నిధులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కేంద్రం నిర్ణయించిన నూతన విశాఖ డివిజన్‌లో పాత వాల్తేరు డివిజన్‌లో కీలకంగా ఉన్న కొత్తవలస కిరండోల్ (కేకే లైన్) రైల్ మార్గాన్ని ఒరిస్సా రాష్ట్రం రాయఘడ డివిజన్‌లో కలిపేసారు. ఇది విశాఖ, ఉత్తరాంధ్ర, ఆంధ్రరాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగజేసే చర్య. దీనిని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది. దేశంలో గల అన్ని రైల్వే డివిజన్ల కన్నా వాల్తేర్ రైల్వే డివిజన్ ఆదాయం సముపార్జనలో మొదటిస్థానంలో ఉందన్నారు. సంవత్సరానికి 10,500 కోట్ల రూపాయలు ఆదాయం పొందుతున్నదంటే దీనికి కారణం సరుకు రవాణా, కేకే లైన్. దీనిని విశాఖ నుండి తొలగించి రాయఘడలో కలపడమంటే విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ,ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయటమే. కేంద్ర నిర్ణయం వలన ఆంధ్ర ఊటీగా ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రం అరకు, ఒరిస్సా రాష్ట్రం రాయఘడ డివిజన్ కు వెళుతుంది. అరకును అభివృద్ధి చేయాలంటే ఒరిస్సా ప్రభుత్వం మీద ఆధారపడాల్సి వస్తుంది. ఈచర్య రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి, ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిస్తుంది. కాబట్టి కేకే లైన్‌తో సహా పాత వాల్తేరు డివిజన్ మొత్తాన్ని విశాఖపట్నం కేంద్రంగా గల దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో కొనసాగించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. భువనేశ్వర్, సికింద్రాబాద్ కేంద్రాల్లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నాయి. విశాఖలో లేక ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువత తీవ్ర కష్టాలో ఉన్నారు. విశాఖలో ఆర్ఆర్‌బి సెంటర్‌ను ఏర్పాటుచేయాలని జగ్గునాయుడు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని, యువతకు పెద్దఎత్తున ఉపాధి పెంచుతామని రాష్ట్ర టిడిపి, జనసేన , బిజెపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. కీలక పర్యాటక కేంద్రం అరకు ను రాయఘడ డివిజన్‌లో కలుపుతుంటే కూటమి నేతలు ఎందుకు నిలువరించడంలేదు ? విశాఖ డివిజన్‌కు పెద్దఎత్తున నిధులు సమకూరుస్తున్నది కేకేలైన్. దీనిని రాయఘడలో కలుపుతుంటే ఎందుకు నోరుమెదపడంలేదు ? కేకేలైన్‌ను విశాఖ డివిజన్‌లో రక్షించుకుంటే ఆదాయం తగ్గట్లు నిధులు కేటాయించమని కేంద్రాన్ని నిలదీసే నైతికహక్కు మనకుంటుంది. దీనిని ఎందుకు వదులుకుంటున్నారు ? రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వెంటనే జోక్యం చేసుకోవాలి. అరకు, కేకే లైన్‌తో సహా వాల్తేరు డివిజన్ మొత్తాన్ని నూతన విశాఖ రైల్వే డివిజన్‌లో కొనసాగించుటకు, సౌత్‌కోస్ట్ రైల్వే జోన్ నిర్మాణం కార్యకలాపాలు సకాలంలో చేపట్టేందుకు అవసరమైన నిధులు కేంద్రం కేటాయించుటకు, విశాఖలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు కేంద్రం ఏర్పాటుకు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజల అభీష్టానికి అనుగుణంగా పై చర్యలు తీసుకోకపోతే ప్రజాందోళన ఉధృతం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆర్.కె.ఎస్.వి కుమార్ ప్రసంగించారు. జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుబ్బారావు, ఉరుకూటి రాజు, ఎల్.జె.నాయుడు, యు.ఎస్.ఎన్.రాజు, పార్టీ నాయకులు పి వెంకటరెడ్డి, కె.పెంటారావు, బి. శ్రీనివాసరావు, టి. నూకరాజు, జి. అప్పలరాజు, జి. పోలేశ్వరరావు, ఎం.చంటి, జి.నరేష్, ఎస్.వాసు, జి.రామకృష్ణ, ఎం. చంటి, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ఎంజగ్గు నాయుడు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి

# టీకా కార్యక్రమం వైద్య శిభిరం పరిశీలించిన డాక్టర్ జగన్మోహన్





పార్వతీపురం,ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :

అనారోగ్య సంకేతాలను సకాలంలో గుర్తించాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. 20 వార్డులో టీకా కార్యక్రమం,18 వార్డులో సాంఘిక సంక్షేమ హాస్టల్ లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని శనివారం ఆయన పరిశీలించారు. టీకా అర్హుల జాబితా పరిశీలించి షెడ్యూలు ప్రకారం పిల్లలకు టీకాలు వేయడం జరుగుతుందా అని తేదీలను గమనించారు. టీకా కార్డు తనిఖీ చేసి గడువు తేదీలను తల్లిదండ్రులకు ముందుగా తెలియజేయాలన్నారు. టీకా వయల్స్ పై వినియోగించిన తేదీ నమోదు తప్పనిసరి అని వైద్య సిబ్బందిని ఆదేశించారు. పిల్లల హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీసి ఏవైనా అనారోగ్య సమస్యలు గుర్తించారా అని అడిగి తెలుసుకున్నారు. శిశు ఆరోగ్య విషయమై తల్లిదండ్రులతో మాట్లాడి తగు జాగ్రత్తలు సూచిస్తూ వేరే ఊరు వెళ్లాల్సి వచ్చినప్పుడు టీకా కార్డు వెంట తీసుకువెళ్లాలన్నారు. వైద్య శిబిరంలో విద్యార్థులకు వైద్యాధికారి నిర్వహించిన ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షల వివరాలు డాక్టర్ జగన్మోహన్ పరిశీలించారు. విద్యార్థులు ఏ చిన్న అనారోగ్య సమస్య తెలియజేసినా సత్వరమే స్పందించి వైద్య సిబ్బంది దృష్టికి తీసుకురావాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. ప్రాథమికంగా అవసరమైన మందులు వసతి గృహంలో సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీసి రక్తహీనత, బరువు తక్కువగా గుర్తిస్తే అందుకు కారణాలపై దృష్టి సారించింది నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి పలు ఆరోగ్య సూచనలు తెలిపి అవగాహన కల్పించారు. చర్మ వ్యాధులు తలెత్తకుండా జాగ్రత్తలు సూచించారు. కిశోర బాలికలకు ప్రతీ రోజూ ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్ర తప్పనిసరిగా వేయించాలన్నారు,పోషకాహారం సరిగా తీసుకోవాలన్నారు. పిల్లలు,విద్యార్థుల్లో అనారోగ్య సంకేతాలు సకాలంలో గుర్తించి వ్యాధి తీవ్రత కాకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెలగం చర్చివీది యూపిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ బి. రవిచంద్ర , సూపర్వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది సావిత్రి,రామలక్ష్మి , హాస్టల్ వార్డెన్ కురమమ్మ ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలిసింగం రహదారి పనులు పరిశీలించిన జనసేన నాయకులు రాజు



రావికమతం ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :

మండలంలో చీమలపాడు పంచాయతీ చలిసింగం గ్రామ రహదారి నిర్మాణ పనులను చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పిపిఎస్ఎన్ రాజు శనివారం పరిశీలించారు. ఎత్తయిన కొండ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి పక్క రహదారి సౌకర్యం లేక నానా ఇక్కట్లకు గురవుతున్న గిరిజనులు కష్టాలను చెక్ పెట్టేందుకు గత ఏడాది నిర్మాణానికి రెండు కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. వివిధ అభ్యంతరాల వలన రోడ్డుపనులు నిలిచిపోయేయి. జిల్లా కలెక్టర్ కాలినడకన ఈ గ్రామం పర్యటించి అడ్డంకులు తొలగించారు . దీనితో నిర్మాణ పనులు ప్రారంభమయ్యేయి. వీటిని రాజు పరిశీలించారు. వీలైనంత త్వరలో రహదారి నిర్మాణ ప్రాణాలు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను కోరారు.

## ఘనంగా సృష్టి వరల్డ్ స్కూల్ లో లిటరరీ ఫెస్ట్.. లిటరరీ ఒడిస్సీ






గాజువాక, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్

ఒక అనుభవపూర్వక అభ్యాస నైపుణ్యాల ప్రదర్శన మహోత్సవం సృష్టి వరల్డ్ స్కూల్లో లిటరరీ ఫేస్ట్ జరిగింది. శనివారం నాడు ఉక్కునగరం సెక్టర్ 11 సృష్టి వరల్డ్ స్కూలో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ఎం.వి సూర్యనారాయణ, సీనియర్ సైంటిస్ట్, పి పి %డ% ఈ ఎండి, భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బి ఏ ఆర్ సి) ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పక తమ పిల్లలకు చేదోడువాదోడుగా నిలవాలని , వారిని ఒత్తిడి చేయరాదని , పిల్లలు తమకు నచ్చిన విద్యా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. స్టేజి పై మా విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను,ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించడాన్ని చూసి మేము ఎంతో సంతోషిస్తామని అని సృష్టి వరల్డ్ స్కూల్ డైరెక్టర్ పి సుశీల రాణి అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణలు, స్వీయ-వ్యక్తీకరణను పెంపొందించడంలో మా పాఠశాల నిబద్ధతకు లిటరరీ ఫెస్ట్ నిదర్శనమని సృష్టి వరల్డ్ స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘనా కంభం అన్నారు. అనంతరం విద్యార్థులు వినూత్నమైన రీతిలో వారి అభ్యసన నైపుణ్యాలను అత్యంత అద్భుతంగా ఉత్సాహంగా ప్రదర్శించారు. విశాఖపట్నంలోనే మొట్టమొదటిసారిగా సృష్టి వరల్డ్ స్కూల్ విద్యార్థులు తమ సాహితీ ప్రతిభను, ఏడాది పొడుగునా వారు నేర్చుకున్న అనుభవైక నైపుణ్యాలను, సృజనాత్మక ప్రతిభను, ఎంతో నేర్పుతో, ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించిన తీరు ఆహూలందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ కార్యక్రమం వివిధ తరగతుల విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తూ సాహిత్యం, కళ,సంస్కృతి పట్ల వారి విశ్వాసం, అభిరుచి, అంకితభావాన్ని తెలుపుతూ చిన్నారుల ప్రదర్శించారు. గ్లోబల్ వార్మింగ్పై గ్రేడ్ 8 విద్యార్థుల స్కిట్ ప్రస్తుత సమస్యపై శక్తివంతమైన సందేశాన్నిస్తే పంజాబీ , అస్సామీ సంప్రదాయాలను మిళితం చేసిన జానపద ప్రదర్శన భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కళ్ళ ముందు నిలిపారు. ఈ కార్యక్రమంలో పారుల్ కుమార్, ప్రిన్సిపాల్, నేవీ చిల్డ్రన్ స్కూల్, ఎం సీతా శ్రీనివాస్, కథకులు , వాయిస్ ఆర్టిస్ట్,నీలేష్ పటేల్, ఆపరేషనల్ హెడ్, డాక్టర్ రెడ్డి లేబొరేటరీస్,గాయత్రి బైరీ, ఎస్ హెచ్ ఈ హెడ్ (భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణం), డాక్టర్ రెడ్డి లేబొరేటరీస్, సురభి ప్రియదర్శిని, ప్రొడక్షన్ హెడ్, డాక్టర్ రెడ్డి లేబొరేటరీస్, 3000 మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 న మన్యం బంద్ విజయవంతం చేయాలి.

### -ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ.



గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్).

1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం పై రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో శనివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ,1/70 భూ బదలాయింపు నిషేధ చట్టంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు అవగాహన రాహిత్య వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ ను ఫిబ్రవరి 12 తారీఖున విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చామని అన్నారు. ఈ మేరకు ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు రొబ్బా లోవరాజు, ఇంటికుప్పల రామకృష్ణారావు,గిరిజన సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బోత్తాడ గౌరీ శంకర్, పత్తిక లక్ష్మయ్య, బిడ్డక రామ్మూర్తి,నిమ్మక రాజశేఖర్ ,పువ్వల ప్రసాద్, నిమ్మక ప్రశాంత్, కోలక కొండలరావు, నిమ్మక మోహన్ రావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు నిర్వహించిన స్పీకర్ అయ్యన్న దంపతులు.





నర్సీపట్నం ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:

23వ లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవం సందర్భంగా భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు నర్సీపట్నం శ్రీ షిరిడిసాయి ఆలయాన్ని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సందర్శించారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన వీరిని ఆలయ కమిటీ వేద పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భీష్మ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. గత 23 సంవత్సరాలుగా స్వామివారి లక్ష ప్రమిదల దీపారాధన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులు, ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. సాయంత్రం 5:00 గంటలకు ఎన్.టి.ఆర్. మినీ స్టేడియంలో లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ కమిటీ అయ్యన్నపాత్రుడు దంపతులను సత్కరించి షీల్డ్ బహుకరణ చేశారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ చింతల పాత్రుడు మాట్లాడుతూ 23వ లక్ష ప్రమిదల దీపారాధన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేకుజామున కాకడ హారతి, అనంతరం ఉదయం 6:30 నిమిషాలకు నిత్యపూజ, నిత్య హెూమం, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:00 గంటలకు హారతితో పాటుగా అన్నసమారాధన కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ స్వామి ప్రసాదం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల చింతల పాత్రుడు (చింటూ), వైస్ ప్రెసిడెంట్ బొంతు రమేష్, సెక్రటరీ వేగిసాని రాజు, కోశాధికారి ఈశ్వర రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు............భీష్మ ఏకాదశి: శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 40వ వార్షికోత్సవంభీష్మ ఏకాదశి మరియు శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 40వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవం సందర్భంగా, నర్సీపట్నం బలిఘట్టం ఫైర్ ఆఫీసు వద్ద ఉన్న అభయాంజనేయ స్వామిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , వారి సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి గారు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## దేశం మొత్తం కాషాయం జెండా రెపరెపలాడుతోంది.

### -బిజెపి పలాస నియోజకవర్గం కన్వీనర్ రామానందస్వామి.

### -పలాసలో బిజెపి విజయోత్సవ ర్యాలీ.



పలాస,ఫిబ్రవరి 08,మేజర్ న్యూస్.

దేశం మొత్తం ఇకపై కాషాయం జెండా రెపరెపలాడటం ఖాయమని బిజెపి పలాస నియోజకవర్గ కన్వీనర్ రామానందస్వామి జోష్యం చెప్పారు. శనివారం జరిగిన ఢిల్లీ ఎన్నికలలో బిజెపి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో బిజెపి నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామానందస్వామి మాట్లాడుతూ ఇకపై జరిగే ప్రతీ ఎన్నికలలో ప్రధాని మోడీ నేతృత్వంలో వెస్ట్ బెంగాల్,తమిళనాడు,తెలంగాణా వంటి పలు రాష్ట్రాలలో కాషాయం జెండా విజయం సాధించడం ఖాయం మని ఇకపై జరిగే ప్రతీ ఎన్నికలలో బిజెపి విజయదుంధిబి మోగిస్తుందిని ఆయన అభిప్రాయపడ్డారు. పలాసలో జరిగే విజయోత్సవ ర్యాలీలో పలాసకు చెందిన బిజెపి నాయకులు వైశ్యరాజు మోహనరాజు,కొత్తకోట జనార్ధనరావు, బూర్జిపేట హరిక్రిష్ణ,గుంట అప్పారావు, తంప శ్రీనివాస్,బొండా శ్రీను,బెవర షణ్ముఖరావు,హనుమంతు రామారావు,లవ కుమార్,కొర్రాయి బాలక్రిష్ణ,తమ్మినాన మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## 11, 12 నా మన్యం బంద్ విజయవంతం చేయండి...వైసిపి శ్రేణులు...



దుంబ్రిగుడ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :-

ఈనెల 11, 12న జరిగే మన్యం బందును ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మండల వైసీపీ శ్రేణులు చిరంజీవి, గణపతి, శ్రీనివాస్, అప్పలరాజు, సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1/70 చట్టానికి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన అనుచిత వ్యాఖ్యలును వ్యతిరేకిస్తూ ఏజెన్సీ వ్యాప్తంగా రెండు రోజులు చేపడుతున్న బందుకు పూర్తిగా వైసిపి పార్టీ నుంచి మద్దతు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. 1/70 చట్టానికి అనుచిత వాక్యాలు చెప్పిన చింతకాయల అయ్యన్నపాత్రుడు గిరిజన ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11,12 మన్యం జిల్లా బంద్ జయప్రదం చేయండి.

### -బందుకు సహకరించాలని ఆర్టీసీ డిపో మేనేజరుకు వినతి.-ఆదివాసి గిరిజన సంఘం.



గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 8, (మేజర్ న్యూస్).

గిరిజనుల హక్కుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను గిరిజనులందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా స్పీకర్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12 తేదీలలో జరిపే మన్యం బందును జయప్రదం చేయాలని పార్వతిపురం సుందరయ్య భవనంలో జిల్లా సమావేశం నిర్వహించారు. అనంతరం బందు రోజు బస్సులు నిలిపివేసి బందుకు సహకరించాలని పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ కు నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోలక అవినాష్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు నివసిస్తున్నారని, వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు, చట్టాలు కల్పించబడ్డాయని అన్నారు. ఇటీవల గిరిజన ప్రాంత అభివృద్ధికి 1/70 చట్టమే ఆటంకమని, వాటిని సవరణ చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంపై కార్పొరేట్ వ్యక్తులు డేగ కళ్ళతో కాలు దువ్వాలని ప్రయత్నం చేస్తున్న సందర్భంలో అయ్యన్నపాత్రుడు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం అమానుషమని మండిపడ్డారు. వెంటనే ఆ వ్యాక్యలను ఉపసంహరించుకున్నట్టు ప్రకటన విడుదల చేయాలని, రాష్ట్ర తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల స్పష్టమైన వైఖరి తెలపాలని, 1/70 చట్టానికి రక్షణ కల్పించాలని, ఏజెన్సీలో వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయులు నియమక చట్టం చేయాలని, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘ జిల్లా నాయకులు మండంగి రమణ, రామారావు, కె.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవముగా వెంకటే శ్వరస్వామి పరిణయం

### -గోవింద నామస్మరణతో మార్మోగిన తోటపల్లి

### -కళ్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

### -ఈవో వి వి సూర్యనారాయణ, ట్రస్టు అధ్యక్ష ,కార్యదర్శులు ధనుంజయరా వు, పారినాయుడు...-భక్తులు అసౌకర్యంకు గురి కాకుండా ఉండేలాఏర్పాట్లు చేసిన అధికారులు







గరుగుబిల్లి ,ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:

ఎ వి ( త

నాగావళి నదీ తీర మున స్వయం వ్యక్తమై వెలసి ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన గరుగుబిల్లి మండలం తోట పల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మా వతి అమ్మవార్ల సామూహిక ఉచిత కళ్యాణ మహోత్సవము శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల కళ్యాణమును జరిపిం చుకునేందుకు మరియు, కళ్యాణ మును తిలకించేందుకు పలు ప్రాంతా ల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి సంవత్సరం మాగశుద్ధ ఏకాదశి పర్వదినం రోజున ఆలయ ప్రాంగణంలో శ్రీవెంకటేశ్వర స్వామి, మరియు పద్మావతి అమ్మ వార్ల వార్షికకళ్యాణ మహోత్సవము ను దేవస్థానం అధికారులు నిర్వ హిస్తున్నారు. ఉదయం సుప్రభాత సేవ ఆరాధన,మంగళశాసనములు, విశేష హెూమములు, శాత్తుమ్మురై, తదితర పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఉదయం 9 గంటలకు ఎదురు సన్నాహెూత్సవముతో పాటు స్వామివారి తిరువీధి మహోత్సవం జరిగింది. మధ్యాహ్నం ఆలయ ప్రాం గణంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వ హించారు. ఈఏడాది శ్రీస్వామి వారి వార్షిక సామూహిక ఉచిత కల్యాణ మహోత్సవం తోటపల్లి దేవస్థానం అధికారులు, మరియు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వయంతో నిర్వహించారు. ఈమేరకు తిరుమల తిరుపతి దేవ స్థానం వేద పండితుల సహకా రముతో వైదిక మంత్ర అనుష్టాన ములతో బ్రహ్మశ్రీ జంధ్యాల జగన్నాధ శాస్త్రి పర్యవేక్షణలో తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు తదితరుల సహకారముతో సామూ హిక ఉచిత సామూహిక కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవో పేతముగా నిర్వహించడం జరిగిం దని దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి వి వి సూర్యనారాయణ తెలి పారు. అదేవిధముగా కళ్యాణం సందర్భంగా శ్రీపద్మావతి అమ్మవారికి మంగళ సూత్రంలను రాజా%శీ%కు చెందిన కాల్దారి వెంకట శివప్రసాద రావు సమర్పించారు. కళ్యాణం సందర్భంగా దీక్ష వస్త్రములను పార్వ తీపురం కు చెందిన ద్వారపురెడ్డి శ్రీనివాసరావు జ్యోతి, దంపతులు అందజేశారన్నారు. కళ్యాణం సంద ర్భంగా ఆలయ ప్రాంగణమును విద్యుత్తు దీపాలం కరణలతో సర్వాం గ సుందరంగా తీర్చిదిద్దారు. కళ్యా ణంకు వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా ఈ వో సూర్యనారాయణ, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు ద్వారపురెడ్డి ధనంజయరావు, ప్రధానకార్యదర్శి డాక్టర్ డొల్లు పారి నాయుడు, సభ్యులు గె%శీ%బలి శ్రీరామ చంద్రమూర్తి, కిమిడి శ్రీరామ్మూర్తి, గుంట్రేడ్డి చంద్రశేఖరరావు, తది తరులు తగు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు,మరిశర్ల బల రామునాయుడు, పెదారపు పోలి రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు పురుగుల మందు తాగి మృతి.



**పాచిపెంట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను పట్టించుకోకపోవడంతో మద్యం సేవించ వద్దని భార్య మందలించడంతో ఆవేశంలో పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలో కర్రివలస గ్రామానికి చెందిన డి .శంకర్రావు కొద్ది నెలలుగా మద్యం సేవిస్తూ ఇంట్లో డబ్బులు తరచు ఖర్చు పెట్టడంతో భార్య మందలించిందని ఇంటి దగ్గర చెప్పకుండా పొలం కి వెళ్ళిపోయి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో ఇతరుల గమనించి కుటుంబ సభ్యులుకి సమాచారం ఇవ్వడంతో శంకరరావు ను (35 సంవత్సరములు) సాలూరు ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించారు. శంకర్రావు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు ఉమ్మడి జిల్లా విజయనగరం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శనివారం ఉదయం డి శంకర్రావు మృతి చెందినట్లు పోలీసులు విలేకరులకు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఏ. ఎస్. ఐ .బి . ముసలయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ .సి .తెలిపారు

## ఢిల్లీలో గెలుపు మోడీ గెలుపే:బీజేపీ

**చీపురుపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:**



ఢిల్లీ లో బీజేపీ గెలుపు మోడీ గెలుపేనని భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు అన్నారు.ప్రధాని మోడీ పట్ల ప్రజలకు ఉన్న ఆచంచల విశ్వాసానికి ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఢిల్లీ లో బీజేపీ గెలుపుపై పట్టణంలో శనివారం ఆ పార్టీ నాయకులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజ్రీవాల్ తో సహా ఆప్ ముఖ్య నేతలను ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని స్పష్టమైన తీర్పు ప్రజలు ఇచ్చారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం అందలం ఎక్కించి అవినీతి అబద్ధాలకు గుణపాఠం నేర్పారని తెలిపారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ సమాధిపై మరో రాయని ఎద్దేవా చేశారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు

**గాజువాక, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్**



భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొనిజీవీఎంసీ 65 వార్డు వాంబే కాలనీలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ, ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు భీష్మ ఏకాదశి పర్వదినం స్వామివారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. గాజువాక సిఐ ఏ పార్థసారథి స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆయన చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ పార్థసారథి మాట్లాడుతూ గాజువాకలో ఉత్తర ద్వారంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందినది అన్నారు. కోరుకున్న కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామినీ భీష్మ ఏకాదశి రోజు దర్శించుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పల స్వాతి, గొరుసు రామలక్ష్మి, కె.జానకి, పండూరి సత్యవతి, బొబ్బిలి స్వాతి, ఎ. శారదమ్మ, పద్మ, ఆర్. లత, భవాని, అరుణ, చిట్టమ్మ, గౌరీ, రమ, హిమజ, మంగమ్మ, వరలక్ష్మి, శరగడం సావిత్రమ్మ, లక్ష్మమ్మ, నాగమణి, కుమారి, దశరథ్ సింగ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మాధవస్వామి, వేణుగోపాలస్వామి కళ్యాణ మహొత్సవాలు ఘనంగా గ్రామ తిరువీధి

## -మంగళహారతులతో భక్తులు స్వాగతం

**మాధవదార, ఫిబ్రవరి 8..**



మాధవదారలో కొలువున్న మాధవస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాల్లో కళ్యాణ మహొత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సింహాచలం అనుబంధ ఆలయాలుగా గుర్తింపు పొందిన ఈ ఆలయాల్లో ప్రతీ ఏటా భీష్మ ఏకాదశి పర్వదినం రోజు కళ్యాణ మహొత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపధ్యంలోనే సింహాచలం ఆలయానికి చెందిన అర్చక స్వాములు, సిబ్బంది ఆయా ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరిపించారు. తొలుత మాధవస్వామి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది కళ్యాణ వేదికపై ఆశీనులను చేశారు. ఆ తరువాత విశ్వక్సేన, పుణ్యాహవచనం, ఆరాధన, కంకణదారణ, నూతన యజ్ఞోపవీతం, జిలకర్రబెల్లం, మాంగళ్యదారణ, తలంబ్రాల ప్రక్రియలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నిత్యకళ్యాణంలో పాల్గొన్న భక్తులందరికి ఆలయ వర్గాలు తీర్ధ ప్రసాదాలు అందజేశాయి. మాధవస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే కళ్యాణ మహొత్సవాలు ముగిసిన వెంటనే మాధవదారతో పాటు పలు ప్రాంతాల్లో ఉత్సవమూర్తులతో గ్రామ తిరువీధి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు మంగళహారతులతో స్వామిని స్వాగతించి సేవించి దర్శించుకున్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాధవస్వామిని దర్శించుకొని తిరువీధిలో పాల్గొన్నారు. భీష్మఏకాదశి నేపథ్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక శోభ నెలకొంది.

## దాలి వలస లో వైభవంగా ఎరుకులమ్మ పేరంటాలు తీర్థం.



**కే కోటపాడు ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్ )**

అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం దాలివలస గ్రామంలో శనివారం అత్యంత వైభవంగా ఎరుకులమ్మ పేరంటాలు తీర్థ మహొత్సవం జరిపారు. భక్తులు ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిపారు. ఈ కార్యక్రమం ఆదిరెడ్డి పెదబాబు గారి కుటుంబం అలాగే భూమిరెడ్డి రాము కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

## క్యాన్సర్ తో మరణించిన బాలుడి దిన కార్యం నకు సహాయం.



**కొయ్యూరు ఫిబ్రవరి 8: మేజర్ న్యూస్:-**

క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన రాజేంద్రపాలెం గ్రామానికి చెందినగోకిరి శ్యామ్ ప్రకాష్ కార్యం ఖర్చు నిమిత్తం కొయ్యూరు గ్రామానికి చెందిన రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. బ్లడ్ క్యాన్సర్ తో పోరాడి చివరికి వారం రోజుల క్రితం శ్యాం ప్రకాష్ మరణించి న విషయం తెలిసిందే. శ్యాం ప్రకాష్ కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10వ, తరగతి చదువుకునేవాడు. మరణించిన బాలుడు దిన కార్యం నిమిత్తము సత్యనారాయణ తో పాటు అగురు రత్నాజీ,బొంకు సుధాకర్ వికాస్ రెడ్డి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ లాల్,దుమంతి రామకృష్ణ, మొయిరి రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొక్కల జీవనంపై విద్యార్థులకు అవగాహన క్యాంపు.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం అరుకును సందర్శించారు. అరకులో ఉన్న బొటానికల్ గార్డెన్, హార్టికల్చర్ను మరియు ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. బొటానికల్ గార్డెన్ లో ఉన్న అనేక మొక్కల గురించి బోటనీ లెక్చరర్ టి. సత్యారావు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. మొక్కల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీ వరం, తదితరులు ఉన్నారు.

## నేడే కీర్తిశేషులు మజ్జి అప్పారావు విగ్రహావిష్కరణ

**ఆనందపురం ఫిబ్రవరి 9 మేజీ న్యూస్**

ఆనందపురం మండలంలో తర్లువాడ వాడ పంచాయతీలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు సోదరులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమజ్జి అప్పారావు విగ్రహ ఆవిష్కరణ చేయబడుతుందని ముఖ్యఅతిథిగా భీమిలి వైసిపి ఇంచార్జ్ చిన్న శ్రీను హాజరవుతారు కావున మండలంలో గల వైయస్సార్సీపి ఎంపీటీసీలు ప్రెసిడెంట్లు నాయకులందరూ హాజరుకావాలని మండల వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అయినటువంటి మజ్జి వెంకటరావు తెలిపారు.

## సమస్య విన్నారు... పరిష్కారానికి భరోసా

## -నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర కార్యాలయం వద్ద ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కు మంచి స్పందన కనిపించింది వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, నిరుద్యోగ యువత, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై వినతలు సమర్పించారు ప్రతి ఒక్కరి సమస్య క్షుణ్ణంగా ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కొన్ని సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. తమ సమస్యలు విన్నవించుకొని అవకాశం దొరకడం పై ప్రజలు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు.

## కాశీంకోటలో ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహొత్సవం

**అనకాపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్**



గౌరీ పరమేశ్వరుల మహొత్సవ సంబరాలు శనివారం కాశీంకోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజల్లో అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పాల్గొని గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు.అనంతరం రథం ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాంకీ ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 11,12 తేదీలలో మన్యం బంద్

### - పోస్టర్ను విడుదల చేసిన గిరిజన సంఘం నాయకులు....



**కొయ్యూరు ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ఏదైనా, ప్రజా ప్రతినిధి ఎవరైనా గిరిజన చట్టాలు,హక్కుల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని,యుద్ధమే జరుగుతుందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు హెచ్చరించారు. శనివారం కొయ్యూరు మండలం, డౌనూరు పంచాయతీ కేంద్రంలో 11,12 తేదీలలో జరిగబోయే రాష్ట్ర మన్యం బంద్ కు సంబంధించిన గోడపత్రికను కొయ్యూరు, చింతపల్లిమండలాల ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ 1/70 చట్టం సవరణ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 1/70 చట్టం పరిరక్షణకు 48 గంటల మన్యం బంద్ జరుగుతుందని అన్నారు. కొంతమంది ప్రజా ప్రతినిదులు పచ్చగా ఉన్న గిరిజన ప్రాంతాన్ని చూసి ఓర్వలేక లేకపోతున్నారాని, పాలకవర్గాలను ప్రశ్నించారు. ఏజెన్సీలో ఈ పచ్చదనం ఉంటేనే తాండవ. శారద.గోస్థని. నదులు పుష్కలంగా ఉంటాయన్నారు. లేకుంటే ఎడారిగా మారుతుందన్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గం లో అడవుల వలన వర్షాలు పడుతున్నాయని, తద్వారా రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారని,వాళ్ల ఓట్లతో గెలిచి, గద్దెనిక్కి గిరిజన ప్రాంతాన్ని నాశనం చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. 2000 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏజెన్సీలోని జీకే వీధి మండలం జర్రి లలో 515 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాల తవ్వకాలకు దుబాయ్ కంపెనీతో ఒప్పందం చేసుకొన్న రాని, అప్పుడు 1/70 చట్టం సవరించాలని పునుకున్నార న్నారు. అప్పటి భద్రాచలం సిపిఎంఎమ్మెల్యే సున్నం రాజయ్య మాత్రమే అడ్డుపడి వ్యతిరేకించారని గుర్తు చేశారు. 1/70 చట్టానికి ధిక్కరించి జీరగు మిల్లు లో ఆయుధ కర్మాగారం, చింతపల్లి అనంతగిరిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంపు స్టోరేజ్ ఒప్పందం చేసి వేల ఎకరాల గిరిజనుల భూములు, అడవులు ఆదానికి ధారా దత్తం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వ హయాంలో పవన్ కళ్యాణ్ ఉన్న క్యాబినెట్ సమావేశంలోనే అనంతగిరి చిట్టం వలస హైడ్రో పవర్ ప్రాజెక్టు వలన సుమారు 27 గ్రామాల గిరిజనులకు హాని కలిగిస్తుందని, అదే పవన్ కళ్యాణ్ అరకు వచ్చి గిరిజనుల పైన కపట ప్రేమ చూపించారని, గిరిజనులు అంటే నాకు అపార అభిమానమని కపట ప్రేమ చూపించారన్నారు. ఇప్పుడు గిరిజనులకు హాని జరుగుతుంటే గిరిజనులు కాదా అదే కేబినెట్ లో ఉన్న పవన్ కళ్యాణ్ ప్రేమ, అభిమానం ఏమైందని కూటమి ప్రభుత్వ పరిపాలన విధానంపై నిప్పులు తిచెరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యాలపై సమాధానం చెప్పవలసి ఉన్నదని డిమాండ్ చేశారు. టూరిజం అభివృద్ధి పేరుతో గిరిజన చట్టాలని సవరించాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని, తగిరి మూల్యం చెల్లిస్తామన్నారు. ఈనెల 11,12 తేదీలలో 48 గంటల పాటు రాష్ట్ర మన్యం బంద్ లో స్వచ్ఛందంగా గిరిజనులు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, కొయ్యూరు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సాన ప్రసాద్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘాల ఐక్య వేదిక బల్లల పండుగ మహొత్సవంలో పాల్గొన్న - కె.కె రాజు



**అక్కయ్యపాలెం ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్**

విశాఖ ఉత్తర నియోజకవర్గం సీతమ్మదార బాలయ్యశాస్త్రి లేఔట్ రజక సంఘాల ఐక్య వేదిక బల్లల పండుగ మహొత్సవం శ్రీ కనక మహాలక్ష్మీ రజక సేవా సంఘం,శ్రీరామ రజక సంక్షేమ సేవా సంఘం,శ్రీ లోవతల్లి రజక సేవా సంఘం,శ్రీ వీరాంజనేయ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగింది. రజక సంఘాల ఐక్య వేదిక బల్లల పండుగ మహొత్సవంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె.కె రాజు గారు.. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు ,14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు ,రజక సంఘం పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది లక్షల కోట్లు ఎక్కడ దాచావో జగన్ సమాధానం చెప్పాలి: కిమిడి

**చీపురుపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:**

అధికారంలో ఉండగా అప్పులు చేసి తెచ్చిన రూ.9 లక్షల కోట్ల సొమ్ము



ఎక్కడ దాచుకున్నది జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో అర్జిదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయంలో దోచుకున్న 9 లక్షల కోట్ల రూపాయలు లండన్ లోన లేదా ఏ ఇతర దేశాల్లో దాచారో జగన్ చెప్పాలన్నారు. ఎన్ని అప్పులు చేసినా రాష్ట్రంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్ తదితర శాఖలకు సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు బిల్లులు బకాయిలు పెట్టారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో రూ.1600 కోట్లు పంచాయతీలకు నిధుల రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు గతంలో చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా రైతులకు మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో వారి ఖాతాల్లో సొమ్ము జమ చేసినట్టు చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల లో కూడా గతంలో రైతుకి జరిగిన నష్టాన్ని గుర్తించి అటువంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పడ్డ రూ 1600 కోట్లను కూటమి ప్రభుత్వం రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని ప్రస్తుతం లక్షల కోట్ల తో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న విషయాని గుర్తు చేశారు. అందులో భాగంగా లక్ష్మీ మిట్టల్ రూ.1.65 లక్షలతో పరిశ్రమ పెట్టేందుకు వచ్చారని తెలిపారు. ప్రతి శనివారం నిర్వహించే ప్రజా దర్బార్ లో వినతులు స్వీకరించి వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా సాంకేతిక నైపుణ్యం ద్వారా పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సమావేశంలో చీపురుపల్లి, గుర్ల, మెరకముడిదాం, గరివిడి మండలాల టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, పైల బలరాం, గవిడి నాగరాజు, బీసీ సెల్ ప్రతినిధి దాసరి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలపై ఒడిస్సా సీఎం చేసిన

# అనుచిత వాక్యాలకు నిరసన

రామభద్రపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :-

సంతోట వీధి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యం నిరసన కార్యక్రమం జరిగింది. ఒరిస్సా ముఖ్యమంత్రి బిజెపి నాయకుడు గిరిజన మహిళలు అందంగా ఉండరని అందుకే నేను పెళ్లి చేసుకోలేదని గిరిజన మహిళలు, మహిళలు మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరైనది కాదని, ఆయన వెంటనే మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని ఐద్వా డిమాండ్ చేస్తుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మణిపూర్ సంఘటన కావచ్చు దేశవ్యాప్తంగా మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచార సంఘటనలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి.




మను వాద సిద్ధాంతం ముందుకు తీసుకొచ్చి మహిళలు వంటింటికే పరిమితం అవ్వాలని, ఏ దుస్తులు వేసుకోవాలో ఆంక్షలు పెట్టి మహిళల్ని చులకనగా చూసే సంస్కృతి పెరిగింది. మహిళలకు రక్షణ కల్పించాల్సిన ముఖ్యమంత్రి ఈ విధంగా మాట్లాడుతున్నారంటే దేశంలో గాని రాష్ట్రంలో గాని మహిళలు ఇదేవిధంగా రక్షణ కల్పిస్తారో అర్థమవుతుంది. కావున ఒడిస్సా ముఖ్యమంత్రి దేశంలో ఉన్న మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రామభద్రపురం మండల కార్యదర్శి బలస.శ్రీనివాస రావు,ఐద్వా జిల్లా కార్యదర్శి పి .రమణమ్మ, కరంగి.భవాని, తావుడమ్మ, లక్ష్మి , పావని తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో ఉన్న సాయి..



## - గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరూపమానం

నరసన్నపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:

జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు వూన్న సాయి మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ను కలిసిన వికలాంగుల హక్కుల పరిరక్షణకు చేయూతన అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. విజయనగరంలోని గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమానికి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా కృత్రిమ అవయవాల తయారీ యూనిట్, క్యాన్సర్ ఆస్పత్రిని వెంకయ్య నాయుడు విజయనగరంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఊన్న సాయి గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ తరపున వికలాంగులకు అనేక ఉపయోగవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కృత్రిమ అవయవాల వితరణ, వికలాంగులకు బ్యాటరీ మోటార్ సైకిల్, త్రిచక్ర వాహనాలు, అందిస్తూ ఆదుకుంటున్నారని వెంకయ్య నాయుడుకు వివరించారు. ఈ కార్యక్రమంలో హరి, రాంబాబు, చిన్నబాబు, ఆదిలక్ష్మి, శ్రీను, జె. నరసింహమూర్తిలతో కూడిన బృందం పాల్గొన్నారు. గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జగదీష్ ఆధ్వర్యంలో అధునాతనంగా నిర్మింపబడిన క్యాన్సర్ ఆసుపత్రిని పరిశీలించిన వెంకయ్య నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాల పట్ల నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

## ప్రారంభమైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి

# ఆలయ యాత్ర వార్షికోత్సవాలు

సారవకోట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:

చీడిపూడి గ్రామంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో శనివారంభీష్మ ఏకాదశి శుభ సందర్భంగా భక్తులు తాకిడి పెరిగింది పూజలు ఆలయ పురోహితులు పీసపాటి రామానుజాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు నాలుగు రోజులు పాటు సాంస్కృతిక సాంఘిక నాటకారంగా కళా ప్రదర్శనలు కళాకారులు చే ప్రదర్శింపబడును ఆలయ ధర్మకర్త వంశీయులు గేదెల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడును.





## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారిగా తంగుడు నాగేశ్వరరావు

నరసన్నపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :

శ్రీకాకుళం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారిగా నరసన్నపేట పట్టణానికి చెందిన తంగుడు నాగేశ్వరరావు నియమింపబడ్డారు. ఈయన గతంలో నరసన్నపేట పోలాకి మండలాల రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బోయిన గోవిందరాజులు, సెక్రటరీగా శాసనపురి మురళి, కోశాధికారిగా తంగుడు నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఇన్ఫోసిస్‌కు కాకినాడ 'ఆదిత్య' విద్యార్థినిలు ఎంపిక

శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్

నగరంలోని ఎన్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల 22మంది విద్యార్థినిలు ప్రముఖ కంపెనీ ఇన్ఫో సిస్ ఐటికు ఎంపిక అయినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సి పాల్ కె.శివశంకర్ తెలిపారు. సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సంపాదించడం కష్టతరం అయిన ప్రస్తుతరోజులలో కాకినాడ ఆదిత్య సాఫ్ట్వేర్ ఉద్యోగాలను సులభతరం చేస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల కంటే ముందుగా డిగ్రీ చివరి సంవత్సరం చదువుతుండగానే ఉద్యోగాలు సాధి స్తున్నారని దీనికి కారణం విద్యార్థి కళాశాలలో చేరిన మొదటి సంవత్స రం నుండే క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ఇస్తూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు అనంతరం ఉద్యోగాలు సాధించిన విద్యా ర్థినీలను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, ప్లేసెమెంట్ అధికారి ఎల్.ప్రసాదరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థి నిలు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా శోభాయాత్ర

శ్రీకాకుళం, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్

భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామివారి భక్తి చైతన్య శోభా యాత్ర కార్యక్రమం శనివారం కన్నులపండువగా జరిగింది. పి.ఎన్. కాలనీలోని నారాయణ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆల యం వద్ద నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. మొత్తం 20 కోలాట బృందాలు, తప్పిటగుళ్ళు, చెక్కభజన, తాళం భజన మండలులు పాల్గొన్నాయి. ఆలయ ధర్మకర్త గురుగుబిల్లి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పుర ప్రముఖులు సమక్షంలో ప్రారంభమైంది. సామూహిక పారాయ ణలు నిర్వహించారు. ఈ శోభాయాత్రలో నరసన్నపేట వాస్తవ్యులు వార ణాసి సంతోషి, కోలాట బృంద ప్రతినిధి నీరజ, కోలాట బృంద ప్రతి నిధి బాలకృష్ణ బృందం శ్రీ



విఘ్నేశ్వర భజన బృందం, శ్రీకృష్ణ వేద పారాయణ బృందం, శ్రీ వేంకటేశ్వర కోలాట బృందం భారతీయ సంస్కృతి సేవ సమితి కోలాట బృందం, ఆశ్రితా కోలాట బృందం, పతి వాడపాలెం తప్పెటగుళ్ళు బృందం, అంబఖండి తప్పెటగుళ్ళు బృందం, పలాస చెక్కభజన బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర ఏడు రోడ్ల కూడలి, పాత బస్టాండు, ముత్యాలమ్మ గుడి మీదుగా శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు సాగింది. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ సూపరింటెండెంట్ కాంతికుమార్, ప్రోగ్రాం ఆర్గనైజర్ ఎం.లలితమణి, డిపి స్టాఫ్ సిహెచ్ ప్రసాదరావు తదితరు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళా రంగాన్ని గౌరవించాలి

**- తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్

కళారంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో శ్రీ పాల పోలమ్మ తల్లి ఆలయం ఆవరణలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




నేటి సమాజంలో కళారంగానికి మంచి గుర్తింపు ఉందన్నారు. కళా రంగాన్ని ప్రోత్సహిస్తున్న కళాకారులను గౌరవించాలన్నారు. నాటికల ద్వారా సమాజంలో ఉన్న లోపాలను సరి చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. భవిష్యత్తు తరాలకు కలల పట్ల అభిలాషను పెంపొందించే విధంగా తెలియజేయాలన్నారు. కనుమరుగవుతున్న నాటిక, నాటకాలను అన్ని వర్గాల వారికి వివరించి కళలను ప్రోత్సహించాలన్నారు.గత పాలకులు కళారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారని ఆవేదన చెందారు. రెండు రాష్ట్రాల్లో ఈ నాటిక పోటీలను ఏర్పాటు చేసి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్న రంగస్థలం కళాకారుల సంఘాన్ని అభినందించారు. అనంతరం కొత్త పరిమళం నాటికను ప్రదర్శించారు. ఆముదాలవలసలో బాపూజీ కళామందిర్ తరహాలో ఆడిటోరియం ఏర్పాటు చేయాలని రంగస్థలం కళా కారులు కోరారు. భవిష్యత్ తరాలకు కళారంగాన్ని అం దించాలన్న ఉద్దేశంతో ఆడిటోరియం ఏర్పాటు చేయాలని అన్నారు. రంగస్థల కార్యవర్గం అద్యక్షుడు తమ్మినేని విద్యాసాగర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, సనపల అన్నాజీ రావు, తమ్మినేని చంద్రశేఖర్, పేడాడ రామ మోహన్ రావు, తమ్మినేని శ్రీరామ్మూర్తి, పాత్రుని పాపారావు, ఎస్వీఎస్ మాస్టర్ ప్రతాప్, పలువురు కళాకారులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, కమిషనర్ బాలాజీ ప్రసాద్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, నిర్మతలుగా పేడాడ పరమేశ్వరరావు, ఎన్టీఆర్ కళాపరిషత్ ఒంగోలు అన్నమనేని ప్రసాదరావు, ఎల్ రుద్ర మూర్తి, భిలాయ్ ఛత్తీస్గడ్, పలువురు కళాకారులు అభిమానులు ఉన్నారు.

# జనవాసాల మధ్య పెంట కుప్పలు...

## - పట్టణంలో పారిశుద్ధ్యం పరిస్థితి..



నరసన్నపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణం గాంధీనగర్ ఒకటవ వీధిలో జనవాసాల మధ్య పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. స్థానిక వీధికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆవుల పేడ, చెత్తాచెదారన్ని వీధి నడుమ కుప్పగా పోసి పెంట నిర్వహిస్తున్నారు. కొంతమంది గృహ వినియోగదారులు తమ ఇళ్లలోని చెత్తను ఈ ప్రాంతంలో వేయడం వల్ల దుర్గంధ భరితంగా మారుతుంది. మేజర్ పంచాయతీలో ఇంటింట చెత్త సేకరణ చేపడుతున్నా ఈ ప్రాంతంలో చెత్త బహిరంగంగా వెదజల్లడం పై వీధివాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త తో నిండిన ఈ ప్రాంతంలో పందులు పెద్ద సంఖ్యలో చేరడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీధివాసాలు తెలియజేశారు. ప్రక్కనే చిన్న పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పేందుకు ఒక ప్రైవేట్ పాఠశాల కూడా నిర్వహిస్తున్నారు. పిల్లలు పెద్దలు సంచరించే ప్రధాన వీధిలో పరిసరాలు ఇలా ఉండడం పట్ల పట్టణవాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్తూరు కోర్టుకు నోటరీగా ప్లీడర్ సుధాకర్



కొత్తూరు ఫిబ్రవరి 08(మేజర్ న్యూస్ )

కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నోటరీ గా సీనియర్ న్యాయవాది ఒలు రౌతు సుధాకరరావు ను నియ మిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. నోటరీ గా ఐదు సంవత్సరాలు కొనసాగుతారని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు. 1993 లో న్యాయవాది వృత్తి చేపట్టారు. పేద బడుగు వర్గాల ప్రజల కు న్యాయ సేవలు అందిస్తున్నారు. నోటరీ గా ప్రజలకు సేవలు అందించేందుకు వీలుకలుగుతుంది.నోటరీ గా నియా మకానికి కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు , శాసన సభ్యులు కూన రవికుమార్, మామిడి గోవిందరావు కు న్యాయవాది సుధాకర రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజయవంతంగా కలశాల ఊరేగింపు

సారవకోట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:

సారవకోట శ్రీరామ పాత్రుని కోనేరు చెరువు గట్టుపై నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రధమ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం భక్తులు పాల్గొని గ్రామంలో కలశాలను పాల కావిడిలతో



సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఉత్సవ విగ్రహాలను సారవకోట గ్రామంలో ఆలయ అర్చకులు సోమేశ్వర రావు ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు ఆలయ ప్రతిష్ట ధర్మకర్తలు తొలగాపు కామయ్య నరసమ్మ దంపతులు కుమారులు సింహాచలం ద్రాక్షాయని దంపతులు ఆధ్వర్యంలో ఈ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు నేడు కళ్యాణం పూజా కార్యక్రమాలు చేయబడునుస్వామివారి తీర్థప్రసాదములు పంపిణీ చేయబడును.

## విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు

**బీజేపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షుడు మోహన్**

లక్కవరపుకోట, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :-

విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుపై ఏపీ కూటమి ప్రభుత్వ ప్రతిపాదనను ఆమోదించిన మోడీ గవర్నమెంటుకు ధన్యవాదములు తెలియజేసిన లక్కవరపుకోట మండల బిజెపి అధ్యక్షులు కూన మోహన్ శనివారం లక్కవరపుకోట బిజెపి పార్టీ ఆఫీస్ లో పత్రికా విలేకర్ల సమావేశం లో విశాఖ రైల్వే డివిజన్ ను ఏర్పాటు చేస్తూ కేంద్రం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని, ఎన్నో రోజులుగా ఉత్తరాంధ్ర చిరకాల కోరికగా ఉన్న సౌత్ కొస్టల్ రైల్వే జోన్ పరిధిని నిర్ణయించడంతోపాటు విశాఖ కేంద్రంగా డివిజన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిందని, ఈ మేరకు తాజా ఉత్తర్వులు ను బుధవారం విడుదల చేసిందని, విశాఖ కేంద్రంగా ఏర్పాటు అయిన సౌత్ కొస్టల్ రైల్వే జోన్ పరిధిని 410 కిలోమీటర్లు గా రైల్వే శాఖ నిర్ణయించింది. వాల్తేరు లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రైల్వే సెక్షన్లను విశాఖకు బదిలీ చేసిందని, విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్చిందని కొట్యాడ. కోన. మోహన్ తెలిపారు . విశాఖ డివిజన్ పరిధిలోకి ఏప మార్గాలను చేరుస్తున్నారని విషయాన్ని కూడా కేంద్రం వెల్లడించిందని ఈ జోన్ పరిధిలోకి విశాఖపట్నం-విజయవాడ- గుంటూరు గుంతకల్లు విశాఖ డివిజన్ పరిధిలోకి వస్తాయని తెలిపిందని అదేవిధంగా కొండపల్లి- మోటుమర్రి సెక్షనులును సికింద్రాబాద్ నుండి విజయవాడ డివిజన్ కు బదిలీ చేసిందని, విష్ణుపురం- పగిడిపల్లి, విష్ణుపురం -జాను పాడు రుట్లను ను సికింద్రాబాద్కు మార్చిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో బడ్జెట్ ప్రకటించడం పట్ల కూటిమి నాయకులు మోడీ గారికి కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారని కోన. మోహన్ ప్రకటనలో తెలిపారు.

## నాయుడు విద్యా సంస్థలే నాకు స్ఫూర్తి



పాలకొండ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :-

డాక్టర్ సీఎల్ నాయుడు విద్యా సంస్థలే తన విజయానికి స్ఫూర్తి అని చిక్కల దిలీప్‌కుమార్ తెలిపారు. పాలకొండకు చెందిన చిక్కల వెంకటరావు కుమారుడు దిలీప్‌కుమార్ చార్టర్డ్ అకౌంటెన్సీ కోర్సును పూర్తి చేసి ఈనెల 6న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఏ డిగ్రీని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాల శ్రీధర్ ప్రదానం చేశారు. దిలీప్ కుమార్ తన విద్యాభ్యాసాన్ని పాలకొండలోని సీఎల్ నాయుడు విద్యా సంస్థలో ప్రారంభించి, తన భవిష్యత్తు ప్రయాణానికి దృఢమైన పునాది వేసుకున్నారు. దిలీప్ కుమార్‌కు డాక్టర్ సీఎల్ నాయుడు, వెంకంపేట ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం జి.పరాంకుశంనాయుడు అభినందనలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ మహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి కోదండ రామాలయ ప్రతిష్ట కార్యక్రమం

**కోదండరామ్ ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శంభంగి**

బొబ్బిలి, ఫిబ్రవరి 08: మేజర్ న్యూస్:

బొబ్బిలి పట్టణంలో గల తారకరామా కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి కోదండ రామాలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరయ్యారు. ముందుగా కోదండరాములు వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.



## "ప్రజా దర్బార్ " నిర్వహించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..

- ప్రజల నుండి వినతుల స్వీకరణ
- సమస్యలను తక్షణమే పరిష్కరించండి
- ఫోన్లో అధికారులకు ఆదేశాలు..



**నరసన్నపేట ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:**

నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు."ప్రజా దర్బార్" కు వచ్చిన ఫిర్యాదులలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి, రేషన్ కార్డులు, పింఛన్లు, వ్యక్తిగత ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో అందాయి. వెంటనే పరిష్కరించాలని చరవాణి ద్వారా అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడం వల్ల ప్రజా సమస్యలు అన్ని గ్రామాల్లో తిష్ట వేశాయని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నీ తీర్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షునిగా సిరిపురం బాధ్యతల స్వీకరణ



**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్**

జిల్లా బీజేపీ అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సిరిపురం తేజేశ్వర రావు శనివారం స్థానిక 80 ఫీట్ రోడ్లో గల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జిల్లా కోర్ కమిటీ సభ్యుల సమక్షంలో మినిట్స్ బుక్ లో సంతకం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. తాజా మాజీ అధ్య క్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు బాధ్యతలను అప్పగించారు. ఈ కార్య క్రమంలో వీరితోపాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు శవ్వాన ఉమా మహేశ్వరి, ఎంబీజీ నాయుడు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటే శ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలాన రాఘవరావు, చింతపల్లి దుర్గారావు గాంధీ, పాలవలస వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల చెల్లింపుల్లో జాప్యం వద్దు

**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్**

వ్యాపారులు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పన్నులు సకాలంలో చెల్లించకుంటే చర్యలు తప్పవని అసిస్టెంట్ కమిషనర్ (రాష్ట్రపన్నులు) శ్రీకాకుళం సర్కిల్ జి.రాణీమోహన్ అన్నారు. శ్రీకా కుళం నగరంలో కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో జీఎస్టీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాణీమోహన్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి దశలో ఉన్నందున సర్కిల్ రెవెన్యూ పెంచటానికి మీ వంతు కృషి చేయాలన్నారు. జీఎస్టీ రెగ్యులర్, కాంపోజిషన్ స్కీముల్లో కొనసాగుతున్న వారు డిసెంబర్ నెల ముగిసిన కాలానికి వెంటనే తమ రిటర్న్ లను దాఖలు చేసి సంబంధిత పన్నులు చెల్లించాలన్నారు. నిర్ణీత సమయంలో చెల్లించని వారు చట్ట ప్రకారం అపరాధ రుసుం 18 శాతం వడ్డీతో చెల్లించాల్సి వస్తుందన్నారు. పన్ను బకాయిలను 31 మార్చి 2025లోగా చెల్లించే వారికి అపరాధ రుసుం, వడ్డీని ప్రభుత్వం రద్దు చేసినందున, వెంటనే చెల్లించేలా చేయాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## బిపి ఎల్ ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- క్రీడాకారులు ను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే బేబినాయన**

**బొబ్బిలి, ఫిబ్రవరి 08: మేజర్ న్యూస్:**

బొబ్బిలి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ప్రారంభించారు.ఈ సందర్భంగా బేబినాయన సరదాగా,బ్యాటింగ్ చేసి భారీ షాట్ కొట్టడం తో అభిమానులు



కేరింతలు కొట్టారు. ఎమ్మెల్యే బేబినాయన బ్యాటింగ్ చేయగా లోకబంధు సంస్థల అధినేత తూముల కార్తీక్ బౌలింగ్ చేయడం జరిగింది..ఈ సందర్భంగా కార్తీక్ వేసిన మూడో బంతిని,బేబీనాయన భారీ షాట్ కొట్టి,అందరినీ ఆశ్చర్యలో పడవేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై కన్నేసిన కబ్జాదారులు

**అడ్డుకున్న కాలనీవాసులు - స్పందించిన ఎమ్మెల్యే గొండు శంకర్, కమిషనర్**

**- సచివాలయ సిబ్బంది, పోలీసులు రాకతో సద్దుమణిగిన వివాదం**

**- బిర్లంగి రామ్మోహన్‌కు కాలనీవాసుల కృతజ్ఞతలు**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్ :**

నగరంలోని డీసీసీబీ కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయం వెనుక భాగంలో ఉన్న స్థలాన్ని కొందరు శనివారం ఉదయం 7 గంటల సమయంలో నిర్మాణాలు చేపట్టేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న కాలనీ వాసులు వెంటనే స్పందించి ఇది ప్రభుత్వ భూమి అని, మాస్టర్ ప్లాన్లో 80 అడుగుల రోడ్డు ఉందని, ఈ రోడ్డు స్థలంలో నిర్మాణాలు చేపట్టవద్దని వారిని అడ్డుకోవడంతో కాసేపు వాగ్వివాదం చెలరేగింది. పనులు చేసేందుకు వీలులేదంటూ స్థానికులు జెసీబీని అడ్డుకున్నారు. స్థానిక నాయ కులు బిర్లంగి రామ్మోహనరావు స్పందించి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కు, కమిషనర్ ప్రసాద్, చాపురం-2 సచివాలయం సిబ్బందికి, సమాచారం





అందజేశారు. వారు వెంటనే స్పందించి పోలీసులను, సచి వాలయం, మున్సిపల్ సిబ్బందిని ఘటనా స్థలం వద్దకు పంపించారు. వారు ఇరువర్గాలతో చర్చించి కాస్త సమయం ఇవ్వాలని ధ్రువపత్రాలను పరి శీలించి సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో ఇరువర్గాల వారు వెనుదిరి గారు. 1988లో ఉన్న మాస్టర్ ప్లాన్లో ఇది 80 అడుగుల రోడ్డుగా ఉన్నప్పటికీ, 2006లో కర్రి మోహనరావు నుంచి తాము గిఫ్టేడ్ రూపంలో కొనుగోలు చేశామని నిర్మాణానికి వచ్చిన వారు చెప్పారు. మాస్టర్ ప్లాన్ లో 80 అడుగుల రోడ్డు ఉన్నప్పటికీ సదరు భూయజమానికి రోడ్డు నిర్మాణంలో ఎటువంటి పరిహారం చెల్లించకుంటే తిరిగి ఆ భూమి ఆ యజమానికే చెందుతుందని ఆ లెక్కన ఈ భూమి రివైజ్డ్ అయిందని వారు చెబుతున్నారు. అయితే స్థానిక నాయకులు బిర్లంగి రామ్మోహన్, కాలనీవాసులు వెంకుమహంతి సంతోష్, ప్రసాద్, సనపల శ్రీరాములు, పైడిపెద్ది ప్రవీణ్,హనుమంతు లక్ష్మీపతి, మధుసూదనరావు, బిందు, అంపోలు సంతోష్, అంపోలు ప్రతాప్,డాక్టర్ రోష్ మల్లిఖార్జున్, జి.సంతోష్, ఉతహాసనలు మాట్లాడుతూ ఇది ప్రభుత్వ భూమి అని ప్రభుత్వ భూమిలో రోడ్డు వేస్తే పరిహారం ఎందుకు చెల్లిస్తారన్నారు. కొన్ని నకిలీ సర్టిఫికేట్లను సృష్టించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. ఈ స్థలానికి ఎల్పీ నెంబరు 155/88 ఇచ్చారన్నారు. 1988 లోనే డీటీపీసీలో



పొందుపరిచిన మాస్టర్ ప్లాన్లో 80 అడుగుల రోడ్డును పొందు పరిచారని ఇది మార్చేందుకు సాధ్యపడద న్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గొండు శంకర్కు, కమిషనర్ ప్రసాద్కు బిర్లంగి రామ్మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## చెట్ల తాండ్రలో పోలీసుల ఓవర్ యాక్షన్

**సంతబొమ్మాళి, టెక్కలి, ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ :**

చెట్లతాండ్ర ఉత్సవాలలో విలేకరిల పై పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలో చెట్లతాండ్ర గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరిగింది. నేటి నుండి 2 రోజులపాటు అరటి గెలల పండగలు ఘనంగా గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. అయితే ఆ పండగలలో భక్తులను అదుపు చేస్తున్న క్రమంలో విలేకరులపై ఓ పోలీస్ (భాస్కర్ రావు) దురుసుగా ప్రవర్తించారు. టెక్కలి నియోజకవర్గంలో ఓ పత్రికకు విలేఖరిగా పనిచేస్తున్నానని నన్ను గుడి లోపలికి వెళ్ళనివ్వండి అని విలేకర్ చెప్పినప్పటికీ, భాస్కర్ రావు వినిపించుకోకుండా దురుసుగా ప్రవర్తిస్తూ విలేకరి అయితే నాకేంటి, ఎవరికి చెప్పుకుంటావో వెళ్లి చెప్పుకో అని హేళనగా భాస్కరరావు సమాధానం ఇచ్చాడంట. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అయిన మీడియాపై




దురుసుగా ప్రవర్తించిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, మరల ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు బాధ్యతగా చూసుకోవాలని విలేకరులు కోరుతున్నారు.

## విద్యుత్ ట్రాన్సుఫారం పునరుద్ధరణ ఆపండి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

తమ తమ పశువుల శాల పక్కన విద్యుత్ ట్రాన్సారం పునరుద్దించడం మానుకోవాలని కన్నేవలస పంచాయతీ చుట్టగుండం గ్రామానికి చెందిన సైన రామక్రిష్ణ అధికారులకు వేడుకున్నారు. శనివారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో టీడీపీ ఓటు వేయలేదని అక్కసుతో అధికార పార్టీకి చెందిన సర్పంచ్ రావాడ రాజేష్ తన పశువులశాల వద్ద విద్యుత్ ట్రాన్సుఫారం ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులకు ఆదేశించారని తెలిపారు. విద్యుత్ ట్రాన్సుఫారం ఏర్పాటుకు పశువుల శాల పక్కన ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ నాకు సంబందించిన పశువుల శాలకు అనుకొని విద్యుత్ ట్రాన్సుఫారం ఏర్పాటు చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా సుమారు 12 ఆవులను ఈ శాలలోనే పెంచుకొని కుటుంబంతో జీవిస్తున్నానని, శాలకు అనుకొని ట్రాన్సుఫారం ఏర్పటు చేస్తే పశువులకు ఏక్షణంలోన్కెన ప్రమాధం జరిగే పరిస్థితి ఉందని, ఈ విషయం సర్పంచ్‌కు చెప్పినా పట్టించుకోకుండా మూర?ంగా నా స్థలంలోనే ఏర్పాటు చేయాలని అదికారులకు ఆదేశించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు ఇక్కడ పరిస్థితి పరిశీలించి మా పశువుల శాలకు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ట్రాన్సుఫారంఏర్పాటు చేయాలని ఆయన కోరుతున్నారు.



## నౌపడ లో వైభవంగా భీష్మ ఏకాదశి వేడుకలు

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ :**

మండలంలో నౌపడ గ్రామం లో శ్రీ మల్లేశ్వర మందిరం వద్ద భీష్మ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమంలో అధిక





సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అలాగే తపస్ కూడ్డు భజన బృందంతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దవీధి మల్లేశ్వర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి విజయం పై హర్షం

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, దేశ ఆర్థికాభివృద్ధిని చూసే ఢిల్లీ అస్లెంబీ ఎన్నికల్లో బిజేపీని గెలిపించారని ఆ పార్టీ మండల అద్యక్షుడు మెట్ట తిరు మలరావు అన్నారు. ఆయన శని వారం స్థానిక విలేకర్లుతో మాట్లా డుతూ ఢిల్లీ ఎన్నికలలో కమల వికా సంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలన, బీజేపీ అధినాయకత్వం, పనితీరు, రాబోయే ఎన్నికల్లోదక్షిణా



దిన రాష్ట్రాలలో బిజేపి జెండాను ఎగురవేయటం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో మధ్యతరగతి ప్రజలు, మైనార్టీలు కాశయము వైపు ఉన్నారని అర్థమవుతుందన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రణా

### ఎస్ ఐ జే తారకేశ్వరరావు

**బాడంగి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**

సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చునని ఎస్ ఐ జే తారకేశ్వరరావు అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని మరియు ప్రధానమైన కూడలిలో గ్రామాల్లోన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాలు సరఫరా తదితర నేరాలను నియం త్రించవచ్చునని ఆయన అన్నారు మండల కేంద్రంలో పలువురు వ్యాపారులు సహకారంతో



పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు అన్ని గ్రామాల్లోని కూడా ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు ప్రజా ప్రతినిధులు అంతా దీని కోసం సహకరించాలని ఆయన కోరారు.

## పీయూసీ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్‌కు శుభాకాంక్షలు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థల కమిటీ (పీయూసీ) ఛైర్మన్‌గా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట ఛైర్మన్ సనపల డిల్లేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమదాలవలస పట్టణ టిడిపి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కూన రవికుమార్ కు సన్మానం జరిపి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న రవికుమార్ కు ఇటువంటి బాధ్యతను అప్పగించడం వలన ఎంతో బాధ్యతతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకునికి విలువలతో కూడిన పి యు సి కి ఛైర్మన్ నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సూర్యనగర్ యోజన పథకంపై అవగాహన

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:**

మండలములోని వెలుగు సమావేశమందిరంలో శనివారం ప్రధానమంత్రి సూర్యగర్ యోజన పథకం గురించి యాంకర్ పర్సన్ రాజీవ్ వర్మ స్కీం యొక్క విధి విధానాలు వి ఓ ఏ లకి పొదుపు సంగం ప్రతినిధులకు తెలియజేయడం జరిగినది ఈ సమావేశంలో ఏపీఎం జి శ్రీనివాసరావు, మండల సమైక్య అధ్యక్షురాలు ఎర్ని వెంకటలక్ష్మి, సీసీలు వివో ఏలు పాల్గొనడం జరిగినది ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వముతో ఒప్పందం కుదుర్చుకున్న ఎడ్జిగ్రిడ్ సంస్థ ద్వారా సొంత పెంకుటిల్లు స్లాబ్ ఇళ్లు కలిగిన వారికీ సబ్సిడీ పై సోలార్ ఎనర్జీ అందించేందుకు గ్రామాలలోని ఇంటి యజమానులతో ఈ పథకం పై ఏ విదంగా మాట్లాడాలి పథకం వివరాలను ఏ విధంగా తెలపాలి ఈ సోలార్ పానెల్ ను ఎక్కడ అమర్చుతారు దీని వలన విద్యుత్ బిల్లు ఎంత అదా అవుతుంధీ అనే విషయాలపై అవగాహనా కల్పించినట్లు ఏ పీ ఎం తెలిపారు.

## కల్లెంపూడిలో వైభవంగా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్:**

మండలములోని కల్లెంపూడి గ్రామం లో శనివారం రామభక్త హనుమాన్ జి సేవామండలి ఆధ్వర్యములో నూతనంగా నిర్మించిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి అలయము లో ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట పండితుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు హెూమాలతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్బంగా గ్రామస్థులు ఈ కార్యక్రమములో అధిక సంఖ్య లో పాల్గొనగా బారి అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

**తె ర్లాం పిబ్రవరి 8(మేజర్ న్యూస్)**

మాఘ శుద్ధ భీష్మ ఏకాదశి వేడుకలు తె ర్లాం లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరాడ కాగా పాముల వలస నెమా లా తె ర్లాం కూనాయ వలస తదితర గ్రామాల రామాలయాలలో మహిళలు అత్యత వైభవంగా పూజలు నిర్వహించారు. అవివాహితులు కూడా ఉపవాస జాగరణలు చేస్తూ సీతారాముల కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో మంచి జరగాలని అనుకున్న కార్యాలు దిగ్విజయంగా నెర వేరాలని కోరుకున్నారు. అదేవిధంగా పలుచోట్ల అఖండ స కీర్తనలు భజనలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు.

